తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 274 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 03 నవంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-



తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## 6నుంచి ఒంటిపూట బడులు

-హైదరాబాద్ : తెలంగాణలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఆయా స్కూళ్ల టీచర్లు మూడు వారాలపాటు కుల గణనలో పాల్గొంటారని, కాబట్టి ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం వరకే పనిచేస్తాయని పేర్కొంది. 2లో

అక్షరవిజేత,హైదరాబాద్ బ్యూరో: మరో ఏడాదిలో కేసీఆర్ పేరు ఎక్కడా వినపడకుండా చేస్తా. కేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. ఆయన ఎక్కడ అన్నారు అంటే ఆధారాలు ఉండవు. ఎందుకంటే ఆఫ్ ది రికార్డుగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్ గామీడియాలో వస్తాయి. వచ్చాయి కూడా. ఈ మాటలు విన్న తర్వాత బీఆర్ఎస్ నేతలకు బీపీ రాకుండా ఉంటుందా ?. 2లో






# అర్థం కానీ రేవంత్ వ్యూహం



హైదరాబాద్, నవంబర్ 2: తెలంగాణలో సీఎం మార్పుపై గతకొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వివరాలు 2లో

## తెలంగాణ సీఎం మార్పు వార్తలపై మంత్రి పొంగులేటి





రుషికొండ ప్యాలెస్ చూసిన తర్వాత చంద్రబాబు

## రియాక్షన్ ఎలా ఉందంటే..

అనకాపల్లి, నవంబర్ 2: విభజన చట్టంలో ఏపీకి ప్రత్యేక రైల్వే జోన్ ఇవ్వాలని ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రైల్వే జోన్‌కు గత పాలకులు భూమి ఇవ్వలేదని.. తాను వచ్చిన వెంటనే భూములు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పరుగులు పెట్టిస్తానన్నారు. అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ పెట్టడానికి పారిశ్రామికవేత్త మిట్టల్ ముందుకు వచ్చారన్నారు. 2లో



## గ్రాండ్‌గా సదర్ సెలబ్రేషన్స్..

హైదరాబాద్ : సదర్ వేడుకలకు భాగ్యనగరం ముస్తాబైంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా సదర్ సెలబ్రేషన్స్ గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు నగర శివారులో మొత్తం 40 ప్రాంతాల్లో ఘనంగా జరగనున్నాయి. 2లో



## 5న రాష్ట్రానికి రాహుల్ గాంధీ..

హైదరాబాద్: దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈనెల 5న బోయినపల్లిలో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొంటారని తెలిపారు. కులగణన ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని అన్నారు.

## చలో నారాయణపేట విజయవంతం చేద్దాం. తపస్



**అక్షర విజేత...నారాయణపేట జిల్లా/ ధన్వాడ**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నవంబర్ 5 వ తేదిన , ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని, పెండింగ్ లో ఉన్న డిఏలు మరియు పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరినటువంటి ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనె, ప్రధానమైన డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తపస్ ఉట్కూరు మండల అధ్యక్షులు కృష్ణ పిలుపునివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తపస్ జిల్లా సమన్వయకర్త సురేష్ సార్, నర్సింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, కిరణ్, బన్నేష్, నర్సింములు, మంజుల, శ్రీధర్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరి విద్యార్థులు ఎంపిక




గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో దాదాపు ఏడు మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ నాయుడు , మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాము తెలియజేశారు -17 కేటగిరి , సాఫ్ట్ బాల్ కు రఘు, శారద, -14 కేటగిరి సాఫ్ట్ బాల్ కు చైతన్య, పూజ, మరియు -14 విభాగం కబడ్డీలో నీలకంఠ, అథెటిక్స్ -14 విభాగంలో ఈరన్న మరియు ఖోకో లో హరి జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనారని ఫిజికల్ డైరెక్టర్ రాము తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీరాములు, మరియు గ్రామ పెద్దలు, రామలింగప్ప, బసవరాజు, పాల్గొని విద్యార్థులను రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపీక కావాలని విద్యార్థులను కొనియాడారు, కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామకృష్ణ, మాధురి, లింగన్న ,రహీం రంగన్న , శ్రీనివాసులు, రంగారెడ్డి, వెంకటేష్, రమేష్ , చిట్టిరాజ్, నల్లన్న, తదితరులు పాల్గొని విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది

## . వృతిఅనేది జీవనదారం .

**అక్షర విజేత కథలు ప్రతినిధి**

గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేటకు చెందిన చిన్న గోపాల్ తండ్రి సోములు అలాగే మావృత్తినిరంతరంగాసమాజంలో30సం..కొనసాగుతూనే ఉంది. మా వృతి ముత్తాతల నుండి మా నాన్న నుండి నా..వరకు ఈ వృతి చేస్తూనేఉన్నాను ఎందుకంటే వృత్తి ని నమ్ముకోవాలి వృతిని నమ్ముకొని పని చేస్తే కాస్త డబ్బులు వస్తాయి అన్నారు. సమాజంలో వృత్తి అనేది చాలా గొప్పది, కళాత్మకమైనది ప్రతిరోజు నా దగ్గరకు వచ్చిన కస్టమర్లతో మమేకం అవుతూ ఆనందంతో సంతోషంతోఉందిఅన్నారు.ఇందులో భాగంగా ప్రతి



ఒకరు సమాజంలో వృత్తిని చిన్నచూపు చూడవద్దు ప్రతి ఒక్కరు వృత్తి అనేది జీవనాధారాన్ని చూపిస్తుంది అన్నారు. వృత్తి పని చేసే వారికి ప్రభుత్వం సహాయం చేసి అన్ని రకాల ఆదుకోవాలి అన్నారు.మా వృత్తి కి చేసే సమాగ్రి ప్రభుత్వం ఉచితంగా ఇస్తేబాగుండేది అన్నారు. కుల వృత్తులకు బ్యాంక్ ద్వారా లోన్లు ఇస్తే బాగుండేది అన్నారు.

## కుల గణన జరిపించి మాదిగలకు న్యాయం చేయండి..



**-యనమలను కోరిన ఎంఆర్పిఎస్ నాయకులు.**

**అక్షర విజేత కోటనందూరు.**

ఈ సంవత్సరం నెలాఖరుకు కుల గణన జరిపించి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షుడు పలివెల శివమణి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడిని అభ్యర్థించారు. కాకినాడ జిల్లా, తేటగుంట క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన విజయవాడలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ 11వ వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయని, ఈ వేడుకలకు వేలాదిగా తరలి రావాలని మాదిగ సోదరులకు విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని యనమలను కోరామని. మాదిగ మాదిగ ఉపకులస్తులు అందరూ తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పలివెల సతీష్, ఎం సురేష్, దూలపల్లి చిన్న, కింతాటి చిలకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 170ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే -చిర్రి బాలరాజు





**అక్షర విజేత జీలుగుమిల్లి :**

రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళకు ఉచిత గ్యాస్ పథకం దీపం-2 ద్వారా పంపిణీ చేయనున్న ఉచిత గ్యాస్ సిలిండర్ లను జీలుగుమిల్లిలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఏదైతే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందో వాటి అమలులో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ బండలను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని మహిళలందరూ వినియోగించుకుని కుటుంబ ఆర్థిక అవసరాలకు సహాయ పడేలా ఉపయోగించుకోవాలని తెలిపారు.నాలుగు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ చొప్పున సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లను రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ పథకంలో భాగంగా మండల వ్యాప్తంగా 170మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు.అలాగే అర్హులైన మహిళలందరికీ త్వరలోనే ఉచిత గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. సందీప్, ఎస్ఐ కె. నవీన్ కుమార్,పంచాయితీ కార్యదర్శి అశోక్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, ఎంపీటీసీ నాలి శ్రీను, బీజేపీ మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, పద్దం వెంకట కృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ కోలా మధు, రూప సత్యనారాయణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కొమురవెల్లి మల్లన్న భూములు





**అక్షర విజేత, కొమురవెల్లి:**

కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలోని దేవాదాయ భూములలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజు పరిశీలించి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున దేవస్థాన ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ కి కొమురవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణకి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు స్వయంగా అక్రమ నిర్మాణాలను పరిశీలించి మాట్లాడుతూ దేవాలయ భూములలో అక్రమంగా కొందరు అధికార పార్టీ నాయకుల అండతో కొమరవెల్లి మల్లన్న భూములను కబ్జాలకు పాల్పడుతూ కిరాయిలు వసూలు చేస్తూ అధికారులను ప్రలోభాలకు గురిచేస్తూ మల్లన్న ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ అధికారులు మల్లన్న భూములను కాపాడకపోతే త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓబిసి గీత సెల్ కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు జనగామ తిరుపతి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సానాది కర్ణాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు బచ్చలి రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తడకపల్లి కనకయ్య, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరేడ్ల నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా

# జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు ఎస్పీ టి. శ్రీనివాస రావు

**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

.1861పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డి. ఎస్పీ లేదా ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు , ర్యాలీలు నిర్వహించకూడదని,అలాగే ఆయుధాలు పేలుడు సామాగ్రి ,కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలు గా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు,డీజే ల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్ల ను వినియోగించడం నిషిద్ధమని వెల్లడించారు.ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఎస్పీ తెలిపారు అయితే పై నిషేధాజ్ఞలనుండి విధులలో ఉన్న పోలీసు అధికారులు ,మిలిటరీ లో పని చేసేవారు, హోంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఉంటుందనీ , పై ఉత్తర్వులు వచ్చే నెల డిసెంబర్ 1 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.



### విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు

# తీసుకుని రావాలని విద్యా కమీషన్ ను కోరిన...

**- టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి**

**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విద్యా పబ్లిక్ హియరింగ్ కు విచ్చేసిన తెలంగాణ విద్యా కమీషన్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి వినతిపత్రంలో కోరడం జరిగింది.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడమే కాకుండా పూర్తిగా ప్రైవేటు విద్యకు భరోసాగా నిలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన ప్రభుత్వ పాఠశాలలో సరైన తరగతి గదులు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతూన్నారని,శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పునర్నిర్మాణం చేసి,నాణ్యమైన విద్య,నాణ్యత భోజనం అందజేయాలని,ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక పూర్వ విద్యా నర్సరీ, ఎల్.కేజి.మరియు యు,కేజి విద్యను అమలు చేయాలని,బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి,విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందుకు గాను,నడిగడ్డ ప్రాంతంలో విద్యా కేంద్రాల అభివృద్ధికై ప్రత్యేక నిధులు మంజూరు కై ప్రభుత్వం కృషి చేయాలని విద్యా కమీషన్ చైర్మన్ అకునూరి మురళి ని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,యువ నాయకులు బంగీ నవీన్,జంబయ్య వినతిలో కోరాడు...



# పాగుంట వెంకన్న సన్నిధిలో గొంగళ్ళ రంజిత్ కుమార్...





**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు. కేటీ దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ మరియు ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈఓ పురెందర్ కుమార్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ నడిగడ్డ ప్రజలు, రైతులు సుఖశాంతులతో వర్ధిల్లాలని పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కె.టి. దొడ్డి మండల నాయకులు సుభాష్, వెంకటేష్, రంగస్వామి,సామియేల్, పేపర్ స్వామి, వన్నప్ప, రేనప్ప,భీమన్ గౌడ్,గజేంద్ర, రామాంజి,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మల్దకల్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చేయడాన్ని ఆహ్వానిస్తున్నాం

### - బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వ తేదీ నుంచి కులగణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొమ్మగాని ధర్మం బిక్షం భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు మరియు ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని, దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేపట్టడం హర్షనీయం ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వ0 కూడాస్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లీ జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్ట పోవడం విచారకర ఆయన అన్నారు ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

## ఆర్థిక ఇబ్బందులున్నా

# ఏటా రూ. 2,684కోట్లతో దీపం-2: ప్రత్తిపాటి






### -లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**

రాష్ట్రం ఆర్థికంగా ఎన్నిఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల మేలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా రూ. 2,684కోట్లతో దీపం-2 పథకాన్ని ప్రారంభించారని అన్నారు మాజీమంత్రి, చిలకలూరి పేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జగన్‌రెడ్డి చేసిన అప్పులు రూ.14 లక్షల కోట్లకు ఏడాదికి వడ్డీలు, వాయిదాలే రూ.70-80 వేల కోట్లు అవుతున్న పరిస్థితుల్లో ముఖ్యమం త్రి చంద్రబాబు లేకపోతే ఈ రాష్ట్రం అధోగతి పాలయ్యేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనే లేక పోతే ఏ ఒక్క పథకం వచ్చేది కాదని, ఈ గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు కూడా వచ్చేవి కాదన్నారు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆర్డీవో మధులత లబ్దిదారుల కు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడి ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఉచితగ్యాస్ సిలిండర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల్లో మరో హామీని నెరవేర్చారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 61,967 మంది లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. నవంబరు నుంచి మార్చి వరకు ఎప్పుడు బుక్ చేసుకున్నా 48 గంటల్లోగా వినియోగదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. దీపం పథకానికి సీఎం చంద్రబాబు భారీగా ఖర్చు పెడుతున్నారన్నారు. ఏటా రాష్ట్రవ్యాప్తంగా రూ.2,684 కోట్లు, ఒక్క పల్నాడు జిల్లాకే ఏడాదికి రూ.163 కోట్ల ఖర్చవుతుందన్నారు. కేంద్రం సహకారం రాష్ట్రానికి ఉండబట్టి, నిధులు తీసుకురాబట్టి ఇదంతా సాధ్యమవుతోందని తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి నడవడం వల్లనే ఈ పథకాలు వస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ హామీలను వీలైనంత త్వరగానే అమలు చేయాలని సీఎం చంద్రబాబు చూస్తున్నారని, అదే సమయంలో ఆర్థిక వెసులుబాటు, జగన్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, అస్తవ్యస్త పాలన గాడిలో పెట్టడం కోసం చంద్రబాబు అవిశ్రాంతంగా కష్టపడుతున్నారని తెలిపారు. రోజూ 18 గంటలు కష్టపడటం వల్లే ఈ రాష్ట్రం క్రమంగా గాడిలో పడుతుందన్నారు. పింఛన్ల విషయంలో కూడా జగన్‌రెడ్డి రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసి ఐదేళ్లలో పెంచింది రూ.వెయ్యి మాత్రమే అని, అదే చంద్రబాబు ఒక్క సంతకంతో మొదటిరోజే రూ. 1000 పెంచారన్నారు. జనవరి నుంచి అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హామీలు అమలు చేస్తూనే పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన , అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు ఎలా వెళ్లాలో అన్ని రకాలుగా సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేష్ 10 రోజులపాటు అమెరికాలో పర్యటించారన్నారు. రాక్షస పాలన నుంచి బయటకు తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కూడా ఉండేవి కాదని, అటువంటి పాలన నుంచి ప్రజలను బయటపడేశామన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపిన గురుకుల విద్యార్థులు




**అక్షర విజేత...నారాయణపేట జిల్లా/ధన్వాడ**

తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల కొండాపూర్ నందు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,డైట్ చార్జెస్ మరియు కాస్మెటిక్ చార్జెస్ పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాలల ప్రాంతీయ కార్యనిర్వహణ అధికారి పీఎస్ కళ్యాణి పాఠశాల ప్రిన్సిపల్ యం. రాజారాం, వైస్ ప్రిన్సిపల్ సాంబ్యా నాయక్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కులగణనకు సిద్ధం కావాలి.



**-ఆర్థిక, కుల వివక్షత తొలిగి అందరం సమానమే.**

**-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు మర్రి నిరంజన్ రెడ్డి పిలుపు.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన కులగణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాంగానికి సహకరించాలని మర్రి నిరంజన్ రెడ్డి కోరారు. నవంబర్ 6 నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని టీపీసీసీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పినట్టు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన సర్వే అవసరమని మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టబోయే ఈ సర్వేపై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా మేధావులు, సామాజిక వేత్తలు, కుల సంఘాల పెద్దలు సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కోరారు. భారతదేశం సూపర్ పవర్ కావాలంటే కుల మతాలకు అతీతంగా మనందరం కలిసి మెలిసి ఉండాలి, కాబట్టి బీసీ కులగణన లో అందరూ కూడా భాగస్వామ్యం అయ్యి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి అన్నారు.

## ఇటిక్యాల తహసీల్దార్ పై దాడి హేయమైన చర్య



### - దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ పివోఎ కేసు నమోదు చేయాలి.

**అక్షర విజేత గద్వాల ప్రతినిధి:**

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు.ఇటిక్యాల మండల తహసీల్దార్ పై దాడికి పాల్పాడటం హేయమైన చర్య అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. శనివారం ఆయన ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాయకులతో కలిసి మాట్లాడారు. ఒక మండల మేజిస్ట్రేట్ అయిన మండల తహసీల్దార్ పై దాడి చేయడంతో పాటు కార్యాలయంలో కొన్ని కిలక పత్రాలను విసిరి వేయడం అనగరిక చర్య అని అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ పీవోఎ కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలన్నారు. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన కాదని నియంతృత్వ పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులపైనే దాడులు జరుగుతున్నయంటే ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.దాడికి పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైన వదిలి పెట్టకూడదని అన్నారు.దాడి చేసిన వారిని వదిలి పెడితే భవిష్యత్ లో ఇతర అధికారులపై కూడా దాడికి పాల్పాడే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కేవలం ఎస్సీ, ఎస్టీ అధికారులపైనే దాడులు ఎక్కువ జరుగుతుండటం శోచనీయం అన్నారు.దాడి జరిగి 24గంటలైన నేటికీ దాడి చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడి జరిగింది.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వ అధికారులను బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉటుందని అన్నారు.ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు జీ. మణి కుమార్ ఇతతులు ఉన్నారు.

## ధన్వాడ కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది



**అక్షర విజేత... నారాయణపేట జిల్లా/ ధన్వాడ**

ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ధన్వాడ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి చిట్టెం మాధవ రెడ్డి ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు బూతు స్థాయి కాంగ్రెస్ నాయకులు రైతులు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

## జనవరి కల్లా రోడ్ల మరమ్మత్తు పూర్తి



### -తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**అక్షర విజేత, పశ్చిమగోదావరి బ్యూరో:**

గత ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల రాష్ట్ర రహదారులు దెబ్బతిన్నాయని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆరోపించారు. పట్టణంలోని బాపూజీ పుంత రోడ్డు, పత్తిపాడు రహదారి మరమతుపవనాలు ఆయన శనివారం ప్రారంభించారు. జనవరి కల్లా రహదారుల మరమ్మత్ పనులుపూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం కనీసం గోతులు కూడా పోయిందని, ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ ఖజానాను లూటీ చేశారని ఇంకా ఏ మొహం పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా భాగస్వామ్యంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని దీనికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు సత్తనపల్లి కాశి, రూరల్ అధ్యక్షులు ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, చెరుకూరి జగత్ సోమశేఖర్, వెంకటేశ్వరరావు, గుండు మోగుల సురేష్, పై బోయిన వెంకటరామయ్య, అడబాల మురళి, మద్దాల మణికుమార్, చాపల రమేష్, బైనపాలకు ముకేష్, వీర కృష్ణ, మద్దుకూరి ధనరాజు పాల్గొన్నారు.

## వెన్నల ఫౌండేషన్ సారధ్యంలో 35000 వేళ రూపాయలు ఆర్ధిక సహాయం అందజేత



### -పాలకుర్తి స్థానిక శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి

### -క్రీడలలో రాణిస్తున్న తెలంగాణ రైతు బిడ్డ తేజాస్విని

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిఃి**

హైదరాబాద్ మల్లా రెడ్డి కాలేజీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న తేజస్విని రెడ్డి అటు విద్య లోను ఇటు క్రీడల లోనూ రానిస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన బల్గూరి తేజస్విని మహిళల జాతీయ స్థాయి ఫెన్సింగ్ మరియు కబడ్డీ క్రీడాకారులు, గతంలో ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారు.ఈనెల 06-11-2024 నుండి 11-11-2024 వరుకు జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరగబోయే ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో మన తెలంగాణ రాష్ట్ర%శీ% తరుపున పాల్గొననున్నారు..ఈ విషయం ఏమ్మెల్యే దృష్టికి రాగా వారు తక్షణమే స్పందించి క్రీడాకారులని ప్రోత్సహించడం మన బాధ్యత అని వెన్నల ఫౌండేషన్ సారథ్యంలో 35000 వేళ రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.ఈ సమావేశంలో వెన్నెల స్ట్రాటెజిక్ నెటవర్కింగ్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి బండి చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్పీఎమ్ ఈఎస్ఐ ఆసుపత్రిని కాపాడాలి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**



ఇద్దరు నాయకుల మాయ మాటల వల్ల కాగజ్ నగర్ పట్టణంలోని పేపర్ మిల్లు కార్మికులు మోసపోతున్నారని పేపర్ మిల్లు మాజీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ హైమద్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్పీఎం పేపర్ మిల్, స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రిని కాపాడాలని కార్మికులను విధుల్లోకి తీసుకునేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మూసి నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన నీరు అందిస్తాం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**




మూసీ నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వారి ప్రభుత్వంలో 7 లక్షల కోట్ల అప్పులు చేసిందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రబ్బర్ చెప్పులు వేసుకొని తిరిగిన వాళ్లు కూడా ఈరోజు కోట్లు సంపాదించుకున్నారని అని గత ప్రభుత్వం మిషన్ భగీరథ అని పెట్టి కొన్ని వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిందని తెలిపారు. గతంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మూసి మురికి నీటిని ఇచ్చిందని అన్నవాళ్లే ఈరోజు దాని గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.గత పది నెలలుగా పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చేపట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతూ ముందుకెళుతుందని దీనిని బిఆర్ఎస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. ఇచ్చిన ఆర్ గ్యారంటీలతో మా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రైతులకు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని అన్నమాట ప్రకారమే రైతులందరికీ రుణమాఫీ చేసిందని ఇప్పటివరకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. హైదరాబాద్ మహానగరాన్ని ప్రపంచ నగరంగా అభివృద్ధి చేస్తామని హైదరాబాదులో ఉన్న మూసినదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మూసి నదిని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని బిఆర్ఎస్ నాయకులు పెద్దపెద్ద బంగ్లాలు కట్టించుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని 15వేల కుటుంబాలు మూసి నది పక్కన జీవిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిందని వారిని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా డబుల్ బెడ్ రూమ్ కేటాయించామని 1950లో మూసినదిని మంచినీటిగా వాడేవారని క్రమేపి రాను రాను మూసినది దగ్గరికి రావడానికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇండస్ట్రియల్ వ్యర్థాలతో నీటిని వాడుకునే విధంగా లేదని అన్నారు. ప్రతిపక్ష నాయకులు హరీష్ రావు, కేటీఆర్ ఎన్ని కుట్రలు చేసిన మూసినదిని ప్రక్షాళన చేసేంతవరకు ఆగేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్ల, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్,డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫారుక్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, యాట ఉపేందర్, ధర్మ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి...






### -ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి...

### -వీడియో కాన్ఫరెన్స్

### -రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు.సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని జీఓ 27 పై చర్చించాలని రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ ఎం నాగేష్,, సివిల్ సప్లై,మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు





**అక్షర విజేత కొండపాక**

కుకునూరు పల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సిసి రోడ్ పనులను డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి జాడెక్కడా..?





-లే అవుట్ వెంచరులో ఇంటి పరిమిషన్ ఎలా ఇచ్చారు...?
-రియల్టర్లతో కుమ్మక్కైన అధికారులు అని స్థానికుల ఆరోపణలు
-ప్లాట్లుగా మారుతున్న వ్యవసాయ భూములు
-ప్రభుత్వ ఆదాయానికి గండీ
-కోనుగోలు దారులకు భవిష్యత్తులో తప్పని తిప్పలు
-పెద వంగర శివారులో ప్లాట్ల దందా
-నోటీసులు జారీ చేశామని చేతులు దులుపుకుంటున్న అధికారులు
-నోటీస్ చూపియ్యమని విలేకరులు అడిగితే తప్పించుకొని తిరుగుతున్న పంచాయతీ కార్యదర్శి

**అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిధిబీ**

ఇన్నాళ్లు పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తోంది . మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల శివారులోని తొర్రూరు – తిరుమలగిరి జాతీయ రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 445 లో 10 నుండి 15 ఏకరల పై చిలుకు వ్యవసాయ భూమిని కొన్ని ప్లాట్లుగా మార్చారు. గజానికి 6000 నుండి 15000 వేల చొప్పున అమ్మకాలు జరుపుతూ వినియోగదారులను మోసం చేస్తున్నారు.ఇప్పటికే ఏలాంటి అనుమతులు లేకుండా ప్లాట్ల అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. ఎలాంటి అనుమతులు లేకుండా పంట పొలాలను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు.వెంచర్ పై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శి, ఎంపీ ఓ, ఎంపీడీవో అధికారులు చూసి చూడనట్లు వుండటం చర్చనియాంశంగా మారింది.పంచాయతీ కార్యదర్శి సరైన సమయంలో విధి నిర్వహణలో వుండ్డడు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయితీ కార్యదర్శి కి పత్రిక విలేకర్లు చేరవని ద్వారా వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసిన కూడా పట్టించుకోకపోవడం విశేషం. పుట్టగోడుగుల్లా అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నారు.ఇదంతా తెలిసిన అధికారులు వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని చెపుతూ చేతులు దులుపుకుంటున్నారు.

## పెద్ద వంగర శివారులో అక్రమ వెంచరు

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల శివారులో 10 నుండి 15ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో వెంచర్ ను ఏర్పాటు చేశారు. వెంచర్ నిర్వాహకుడి కి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం అధికారుల అండదండలతో పాటు కోంత మంది జిల్లా స్థాయి రాజకియ నాయకులు ఆశీస్సులు ఉన్నట్లు తెలుస్తోంది. నాలా కన్వెన్షన్ సరైన రోడ్డు నిర్మాణం విద్యుత్ సౌకర్యం లేకుండానే కొనుగోలుదారులకు ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తతంగమంతా పంచాయతీ కార్యదర్శి, ఎంపివో అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని పలువురు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. పట్టా భూములు ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ భూములుగా, పారిశ్రామిక ప్రాంతాలుగా ఉండకూడదు.ప్రభుత్వ నిబంధనల ప్రకారంవ్యవసాయ భూములను వెంచర్లుగా ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొదట వాటిని నివాస స్థలాలు గా మార్చుకోవాలి.రుసుము చెల్లించి నాలా కన్వెన్షన్ తో పాటుగా గ్రామపంచయతీ నుండి లే అవుట్ అనుమతి పోందాలి..అంతర్గత రోడ్ల వెడల్పు 33పీట్లు ఉండాలి.ఇవేమి లేకుండా నే వెంచర్ నిర్వహకుడు ప్లాట్లను విక్రయిస్తుండటం గమనార్హం..

## భవిష్యత్తులో కొనుగోలుదారులకు తప్పని తిప్పలు

పేదలు తమ రక్తాన్ని చెమటగా మార్చి రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన డబ్బుతో భవిష్యత్తులో తమ పిల్లల అవసరాల కోసం లక్షల రూపాయలు వెచ్చించి ఫ్లాట్ లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వెంచర్ నిర్వాహకులు అమాయక పేద ప్రజలకు ఎలాంటి అనుమతులు లేని ఫ్లాట్లను అమ్ముతూ మోసం చేస్తున్నారు. భవిష్యత్తులో తాము కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే వారు ముప్పుతిప్పలు పడాల్సిందే, ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ నిర్లక్ష్యంతో ఉంటూ పేద ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# మక్తల్ పెద్ద చెరువులో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేప పిల్లలను విడుదల చేశారు





**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్ పెద్ద (మినీ ట్యాంక్ బండ్) దగ్గర మక్తల్ శసనసభ్యులు వాకిటి శ్రీహరి మత్స్యశాఖ అధికారులు, మరియు చేపల సంఘం అధ్యక్షులు అట్లాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి మక్తల్ పెద్ద చెరువులోతెలంగాణ ప్రభుత్వం మేరకు 100 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తున్న 40వేల చేప పిల్లలను మక్తల్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మక్తల్ మత్స్యకారులతో కలిసి మక్తల్ పెద్దచెరువులో విడుదల చేశారు, ఈ కార్యక్రమానికి మక్తల్ చేపల సంఘం నాయకులు ప్రజలు అందరూ పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన

# డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ .పల్వన్ కుమార్





**అక్షర విజేత కొండపాక**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు అందుబాటులో ఉండడంతో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్యాధికారి పల్వన్ కుమార్ అన్నారు. కుకునూర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని ఓపి వైద్య సేవలు, సాధారణ డెలివరీలు పెంచాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండాలని లేనిచో కఠిన చర్యలు తప్పవన్నారు.అనంతరము రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ శ్రీకళ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్, గజ్వేల్ డాక్టర్ రేవతి అధికారులు ఉన్నారు

## మూఢనమ్మకాలు అపోహాలు ప్రజలు నమ్మొద్దు



**అక్షర విజేత మరిపెడ:-**

మరిపెడ మునిసిపల్ కేంద్రంలో విస్తృతంగా జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలు పారదోలాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంత్రాలు చేతబడులు వంటివి గ్రామాలలో ప్రజలు నమ్మొద్దని అన్నారు. మండలంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆక్తర్, సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందానికి సభ్యత్వాలను అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జనార్ధనా చారి, చెకుముకి కన్వీనర్ సుభాన్, కోశాధికారి లాల్ చంద్, పర్యావరణ కన్వీనర్ మంగు, సామాజిక న్యాయం విభాగం శ్రీశైలం, సమతా కన్వీనర్ రాజకుమారి, కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### నిత్య అన్నదానంను

# ప్రారంభించిన.. ఎస్సై,కోటేశ్వరావు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని మహోన్నతమైన అన్నదాన కార్యక్రమాన్ని తుళ్లూరీ కోటేశ్వరరావు,ఎస్ఐ వెంకటేష్ స్వహస్తాలతో శనివారం జమలాపురంలో ప్రారంభించారు. అనంతరం ఖమ్మం పట్టణ కే ఎన్ ఆర్ గ్రానైట్స్ అధినేత జమలాపురం తుళ్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ ఈ కార్తీక మాసాంతం ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగుతుందని,ఈ మాసం అయ్యప్ప భక్తులకు, గోవింద స్వాములకు, భవానీలకు అన్నదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శనివారం మహానధానాన్ని స్థానిక గ్రామానికి చెందిన మండలపు శ్రీనివాస్,గిరిజ లక్ష్మి దంపతుల తనయుడు సాయి సుమంత్ పేరుమీద ఈ గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ వెంకటేశ్వర సేవ సమితి సభ్యులు చెప్పారు.అలాగే దాతలు ఎవరైనా తమ దాతృత్వాన్ని పంచాలనుకునేవారు తమ పేర్లను తెలిపినట్లైతే వారి పేరు మీద ప్రతి శనివారం అన్నదానం చేయనున్నట్టు తెలిపారు. అన్నం గోవింద దాతల సహకారంతో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి,అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు యిమ్మిడి ఈశ్వర చంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలా కృష్ణ,మాజీ ఈవో ఎ విష్ణుమూర్తి, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు



## పేట రూరల్ పరిధిలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు




**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట రూరల్ పరిధిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు శనివారం రాత్రి తెలిపారు. మండలంలోని కోమటి నేని వారి పాలెం గ్రామంలో బస్ స్టాప్ సెంటర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ప్రమాద హెచ్చరిక బోర్డులను ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద సీఐతో పాటు ఎస్సై అనిల్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. వాహనదారులు ఎవరైనా అతివేయంగా నడిపిన లేదా మద్యం సేవించి వాహనాలు నడిపిన పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## నేడు నిర్వహించే
# మండల మహాసభను జయప్రదం చేయండి

### -సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధీ**

తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో నిర్వహించే సీపీఎం పార్టీ 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తురు గ్రామంలో నిర్వహిస్తున్న మండల మహాసభకు పార్టీ సభ్యులు శాఖా కార్యదర్శులు గ్రామ పార్టీ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో గుర్తురులోని వై వి నగర్ పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య లు హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఎమ్మెల్సీని కలిసిన పెంచికల్పేట్ నాయకులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ దండె విఠల్ను కాగజ్ నగర్ లోని ఆయన నివాసంలో శనివారం పెంచికల్పేట్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాచకొండ కృష్ణ ఎమ్మెల్సీకి వైష్ణవి మాత తీర్థ ప్రసాదాలను అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఉత్తమ విద్యార్థులుగా
# తీర్చిదిద్దాలి మండల విద్యాధికారి బి సత్తయ్య



**అక్షర విజేత కొండపాక**

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి ఉత్తములుగా తీర్చిదిద్దాలని కుకునూరుపల్లి మండల విద్యాధికారి బి. సత్తయ్య అన్నారు. మండలంలోని బొబ్బాయి పల్లి, కొలోని పంపు పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అన్ని అంశాల్లో సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు.



## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్
## ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి!

### -కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్!!



**అక్షర విజేత ,శివంపేట.**

మెదక్ జిల్లా గ్రంధాలయ సమస్త చైర్మన్ గా చిలుమూల సువాసన రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమించడం జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో 04-11-2024. ఉదయం 11:00 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్ తెలిపారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్ విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 19 నెట్ బాల్ జట్టు ఎంపిక

**అక్షర విజేత చిలకలూరిపేట**



ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 19 నెట్ బాల్ సెలక్షన్స్ చిలకలూరిపేట ఏ ఎం జి పాఠశాలలో జరిగినయి. ఈ పోటీలు ఎస్ జి ఎఫ్ అండర్ 19 కార్యదర్శి నరసింహారావు పర్యవేక్షణలో జరిగినాయి. ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. మంచి క్రీడా ప్రతిభను కనబరిచినటువంటి క్రీడాకారులను గుంటూరు జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రీడాకారులు త్వరలో నెల్లూరులో జరగబోయే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారు. ఈ పోటీలకు స్కూల్ గేమ్ సహాయ కార్యదర్శి పద్మాకర్ రావు , ఏ ఎం జి హై స్కూల్ హెచ్ఎం కృపాదానం జిల్లా నలుమూలల నుంచి విచ్చేసినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అండర్ 19 నెట్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైన బాలుర విభాగం

1.పి . ఎన్ కె ఎం ఎస్ అఖిల్. నరేంద్ర జూనియర్ కాలేజ్ గుంటూరు
2జి మనోజ్ కుమార్. ఏఎంజి సిహెచ్ పేట
3.డి గోపికృష్ణ. జడ్పీహెచ్ ఎస్ మున్నంగి
4.పి నిఖిల్ ఏఎంజి. సిహెచ్ పేట
5. సి.హెచ్ విష్ణు. వేద స్కూల్ . చిలకలూరిపేట
6.పి అహ్మద్ ఆర్తాఫ్ జడ్పీహెచ్ ఎస్ పసుమర్రు
7.డి నాగ శివ నరేంద్ర. కేకేఆర్ గౌతం. తెనాలి
8.బి దేని. ఏఎంజిపేట
9.జి చరణ్.. ఏ ఎం జిపేట
10కె దుర్గాప్రసాద్. జడ్పీహెచ్ఎస్
11.పి సాయి కృష్ణ. ఏ ఎం జి. పేట
12.ఎస్ కె. నౌశిక్. జడ్పీ హెచ్ ప సుమర్రు

అండర్ 19 నెట్ బాల్ బాలికల విభాగం

1.బి. సంజనా ఏఎంజి చిలకలూరిపేట
2.డి. అంజు జడ్పీ హెచ్ ఎస్ మున్నంగి
3.ఎస్ కె షాహిర సృషంబ్. తెనాలి
4.టి వెంకటరమణ. ఏ ఎం జిపేట
5ఎస్ కె . హబ్సా. జడ్పీహెచ్ఎస్ జొన్నలగడ్డ
6.కె కె. యమునా జడ్పీహెచ్ ఎస్ మున్నంగి
7.కె . శ్రీదివ్య. నారాయణ
8.కె మౌనిక. ఏ ఎం జి పేట
9.. ఎస్ కె. సానియా జడ్పీహెచ్ ఎస్ పసుమర్రు
10.ఎస్ లికిత. మోడరన్ స్కూల్. పేట
11.పి . జెస్సికా. జడ్పీహెచ్ఎస్. చింతాయపల్లి
12.డి మౌనిక అర్చన జడ్పీహెచ్ఎస్. మున్నంగి

# ఇంకా ఎవరైనా ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే అభివృద్ధి వద్దని చెప్పడమే:





### - ప్రత్తిపాటి గుంతల రహిత ఏపీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

**అక్షర విజేత గొట్టిపాడు**

రాష్ట్రంలో ఒకవేళ ఇంకా ఎవరైనా ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే మాకు అభివృద్ధి వద్దని చెప్పడమే అవు తుందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్లలో రోడ్ల నిర్మాణానికి గానీ మరమ్మతులకు గానీ జగన్‌రెడ్డి ఏ గ్రామానికి నిధులు ఇవ్వలేదని, అయినా ఇంకా ఎవరైనా ఆ పార్టీకి ఓట్లేసే వాళ్లు ఉంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి అన్నా రు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. రూ.35 లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మతు పనులు ప్రారంభించారు. రూ.7.50 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అయిదేళ్లు జగన్ ఎలాంటి పాలన అందించారా చూసిన తర్వాత కూడా ఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే వాళ్లకు ఇంక రహదారులు, మంచినీళ్లు సహా ఏదీ అవసరం లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 10-15 ఏళ్లు ఉంటే గ్రామాలన్నీ సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి చేయనివారికి, గుంతలు పడినా, ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నా కూడా ఇంకా ఆ ఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే వారి విజ్ఞతకే వదిలేస్తుమన్నారు. అలాంటి వారికి జ్ఞానోదయం కలుగచేయాలన్నారు. వైకాపాకు పల్లెలు అంటే నిర్లక్ష్యం, పల్లెలు అంటే తెలుగుదేశం, వాటిని అభివృద్ధి చేయకూడదు, చేసినా తమకు ఓటు వేయరనే ఉద్దేశంతో జగన్ ఉన్నారని తెలిపారు. అయినా ఆ పార్టీకి ఓటేస్తున్న వారు మారాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఉంటున్న ప్రజల్లో కూడా ఐక్యత రావాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. కేంద్ర ప్రభుత్వంలో పొత్తులో ఉన్నాం కాబట్టి, కేంద్రం ఆదుకోబట్టి నిధులు వస్తా ఉన్నాయన్నారు. లేకపోతే సిమెంట్ రోడ్లు వేయడానికి కూడా డబ్బులు ఉండేవి కాదన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడానికి సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. 5 నెలల్లో ఎంత కష్టం చేశారో ఆలోచించాలన్నారు. నిధులు తేవడానికి గానీ ప్రాజెక్టులు తేవడానికి గానీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి గానీ నిద్రల్లేని రాత్రులు గడపటం వల్లే ఇంతమేరకు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఏ సీఎంకి సాధ్యపడదని, అదే చంద్రబాబు గొప్పతనమని కొనియాడారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీఎం చంద్రబాబు స్పందిస్తున్నారని, గతంలో ఎప్పుడైనా ఈ పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. రాక్షస పాలన నుంచి బయటపడినందుకు అందరూ సంతోషపడాలన్నారు. జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండకూడదనే మొన్నటి ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లు వేశారన్నారు. అలాంటి వారంతా ఇకనైనా ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## డైట్ మరియు కాస్మోటిక్ చార్జెస్ పెంపు పట్ల
# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గురుకుల విద్యార్థులు






### -డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచుతూ నిర్ణయం
### -గురుకుల పాఠశాలలో విద్యార్థులు సంబరాలు
### -సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల వసతి గృహాలకు, మరియు ఎస్టీ ఎస్సీ బీసీ మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు, పెరిగిన ధరలకు అనుగుణంగా, మన ప్రస్తుత తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించినప్పుడే మెరుగైనటువంటి ఫలితాల్ని సాధించవచ్చునని ఉద్దేశంతోదీపావళి కానుకగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు ఎస్టి, ఎస్సీ, బీసీ మైనార్టీ తెలంగాణ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలను 40% పెంచింది. ఈ పెంపుదల ప్రతిపాదనల సందర్భంగా ప్రిన్సిపల్ అనిల్ కండే,వైస్ ప్రిన్సిపాల్ గోవర్ధన్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, ప్లే కార్డులతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు తూకం వేయడం మరచారు...

- ప్రారంభించి వారం రోజులు గడిచిన గింజ తూకం వేయని వైనం..
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతన్నలు..
- రైతు భరోసా రాక...రుణమాఫీ కాక రైతన్నల మానసిక వ్యధ..
- మిల్లుల అలాట్మెంట్ రాలేకే జాప్యం జరుగుతుందంటున్న ఐకేపీ సింగిల్ విండో డీసీఎంఎస్ నిర్వాహకులు..
- దళారుల పాలు అవుతున్న స్పందించని సంబంధిత అధికారులు...
- మండలంలో బహిరంగంగానే కొనుగోలు చేపడుతున్న దళారులు...
- మద్దతు ధర రాకున్నా ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతులు
- క్వింటాల్‌కు రూ. 300 నుంచి 400 వరకు నష్టం

**అక్షర విజేత నంగునూరు :-**

నంగునూరు మండల ప్రాంతంలో భూగర్భ జలాల ఆధారంగా వర్షాకాలం లో వరి పంటను రోహిణి కార్తిలోనే నారుమడులు వేసి వర్షాకాలం సీజన్ ప్రారంభం లో వరి నాట్లు వేస్తారు దీంతో దసరా కంటే ముందే వరి కోతలు ప్రారంభమవుతాయి దీపావళి వరకు ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతోంది. దొడ్డు రకం ధాన్యం దీపావళి వరకు 80% కాంటాలు పూర్తవుతాయి. కానీ ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. జిల్లాలో ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం ఐకెపి సహకార సంఘాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో 497 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సుమారు 400 వరకు కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు ప్రస్తుత వానకాలం సీజన్ లో సన్న రకం 1.05 లక్షల ఎకరాలలో దొడ్డు రకం 1.95 లక్షల ఎకరాలలో పంటలు సాగు ఈ వర్షాకాలం సీజన్ లో సన్న రకం దొడ్డు రకం పంటలు ఆశాజనకంగా ఉండడంతో సుమారు 7 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉంది అని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అందుకు తగ్గట్లు జిల్లాలో వివిధ ఏజెన్సీల ద్వారా సన్న రకం దొడ్డు రకం ధాన్యానికి కలిపి 497 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు ఇప్పటికే సుమారు 400 పై చిలుక కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అయినప్పటి కి ధాన్యం తూకం ప్రారంభించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కోతలు కోసి ఆరబెట్టి ధాన్యం రాశులు కుప్పలుగా మార్చి రైతులు తూకం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది నంగునూరు మండలంలోని రాంపూర్ అప్పాలాయచెరువు ముగ్దుంపూర్ కోండంరాజుపల్లి గట్లమల్యాల ఘణపురం సిద్దన్నపేట రాజగోపాల్ పేట తదితర గ్రామాలలో 20 రోజుల క్రితమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులు ప్రారంభించారు. అయినా ఇప్పటికీ ఒక బస్తా ధాన్యం కూడా తూకం వేయలేదు. దీంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావస్తుంది. ధాన్యం రైతులు ఆరబెట్టి కుప్పలుగా మార్చి సుమారు 20 రోజులు కావొస్తుంది అయినప్పటికీ ధాన్యం కాంటాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో దళారులు రైతులను అందిన కాడికి దోచుకుంటున్నారు. ఒక బస్తా తూకానికి మూడు కిలోల తరుగు పేరా దోచుకోవడంతోపాటు ధరలో కూడా క్వింటాలుకు 300 నుంచి 400 వరకు మద్దతు ధరకు తక్కువగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తూకంలో ధర లో రెండు విధాల నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్ లను అలాట్ చేసి కొనుగోలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారునెల రోజులు కావస్తోంది:దొడ్డు రకం ధాన్యం ఐదు ఎకరాలలో సాగు చేశాను. దసరా కంటే ముందే కోత పనులు పూర్తయ్యాయి. సుమారు నెల రోజులుగా ధాన్యం తూకం కోసం కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు పడుతున్న ఇప్పటికి తూకం ప్రారంభం కాలేదు. కాంటా ఎప్పుడు పెడతారని అధికారులను అడిగిన ఎవరూ సమాధానం చెప్పడం లేదు. వెంటనే తూకం ప్రారంభమయ్యేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.వరి ధాన్యం కోత కోసి ఆరబెట్టి తూకం కోసం కుప్పగా పోసి సుమారు 25 రోజులు అవుతుంది. కాంటాలు ప్రారంభం కాకపోవడంతో ధాన్యం రాశులపై కప్పిన టాపర్లు అద్దె భారం అవుతుంది. ప్రతి ఏటా ఇప్పటివరకు కాంటాలు ప్రారంభం అయ్యేవి. కానీ ఈసారి కాంటా ప్రారంభం కాకపోవడంతో దళారులు తక్కువ ధరకు అడుగుతున్నారు. వెంటనే ధాన్యం తూకం ప్రారంభించి ధాన్యం మిల్లులకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.దళారులకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందికొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారు. కానీ ధాన్యం తూకం వెయ్యకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాపారులు క్వింటాలుకు మద్దతు ధర కంటే మూడు నాలుగు వందలు తక్కువ కు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు వెంటనే ధాన్యం తూకం వేసి రైతులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి ధాన్యం తరలింపుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వంలి

గతంలో ఏ కొనుగోలు కేంద్రం ధాన్యం ఏ రైస్‌మిల్లుకు వెళ్లాలి అనే విషయాన్ని 15 రోజుల ముందే నిర్ణయించేవారు కస్టమ్ మిల్లింగ్ రేటు బియ్యం ఇవ్వాల్సిన పరిమాణం విషయంలో రైస్‌మిల్లర్లకు ప్రభుత్వానికి అవగాహనకు






దరలేదు. కస్టమ్ మిల్లింగ్ చేసే మిల్లర్లు వారికి కేటాయించే ధాన్యానికి సరిపడే విలువకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనికి రైస్ మిల్లర్లు ఒప్పుకోకపోవడంతో ప్రతిష్ఠంభన నెలకొంది. కొన్న ధాన్యం ఎక్కడికి తరలించాలో తెలియకపోవడంతో కొనుగోళ్లను ప్రారంభించలేదని నిర్వాహకులు అంటున్నారు. మరో 15 రోజుల్లో వరి కోతలు 90 శాతం పూర్తవుతాయి. అయినా కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. మరోవైపు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని రైసుమిల్లర్లు ఇతర వ్యాపారులు క్వింటాల్‌కు 1800 నుంచి 1900 రూపాయలకు కల్లంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. క్వింటాల్‌కు సగటున 300 రూపాయల వరకు నష్టపోవలసి వస్తున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి తమకు మద్దతు ధర దక్కేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పెద్దపీట వేసిందని మండలానికికొక ఎడ్యుకేషనల్ హబ్ ను ఏర్పాటు చేసి నిరుపేదలందరికీ ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి చిట్యాల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు గౌరవ వందనంతో ఘనంగా స్వాగతం పలికారు విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు ఉత్తమమైన మార్గాలను ఎంచుకొని వాటి దిశగా చదువును కొనసాగించాలని సూచించారు విద్యుతతో పాటు పాటు ప్రతి విద్యార్థికి ఆటలు కూడా ఎంతో అవసరమని నేడు ఆటలలో విద్యార్థులను జాతీయ స్థాయిలో తర్ఫీదు నందించేందుకు, విదేశాలకు పంపేందుకు సైతం తమకు మన హక్కు అన్ని అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేగా తాను, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి ఉన్నారని క్రీడల్లో నైపుణ్యం గల విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని పూర్తిస్థాయిలో ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఉన్నత విద్య క్రీడల పై మాత్రమే దృష్టి సారించాలని మొబైల్ ఫోన్ను కేవలం మాట్లాడేందుకు ఉపయోగించాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన



పాఠశాలలో విధులు నిర్వహించిన పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం విద్యార్థులతో మమేకమైపోయిన ఎమ్మెల్యే కాసేపు వారితో సెల్ఫీలు దిగుతూ గడిపారు ఈ సందర్భంగా తమకు డైట్ చార్జీలు 1330 రూపాయలకు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మండలాల నాయకులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారులిబి

## గోశాలలో గోపూజ కార్యక్రమలో
# పాల్గొన్న మక్తల్ బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్ మండలంలోని పస్పుల గ్రామం దగ్గర రఘు ప్రసన్న భట్ వారి అనుకూల%శీ% గోకులం గోశాలలో జరిగిన గో-పూజా కార్యక్రమంలో పాల్గొన్నా మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పి.నర్శింహా గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, బిఆర్ఎస్ యువ నాయకులు చందాపూర్ అశోక్ గౌడ్ మరియు తదితరులు పాల్గొని మరెన్నో గోశాలలు పెట్టడం గాని గోవులను రక్షించడం గాని గోవులకు పూజ చేసిన రఘు ప్రసన్న వారి ఆధ్వర్యంలో పాల్గొన్నారు..

# మీ సేవలు మాకు స్ఫూర్తిదాయకం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించహిన మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని, పదవీవిరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ అబ్దుల్ ఖయ్యుమ్, ఎస్. ఐ గణపతి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, రుషేంద్రమని, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు



శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీధర్,ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్ తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనె
# గిట్టుబాటు ధర డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



**అక్షర విజేత కొండపాక**

గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని కొండపాక, దమ్మకపల్లి,వెలికట్ట తదితర గ్రామాల్లో శనివారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుల కోసం గిట్టుబాటు ధర అందిస్తుందని, శుద్ధి చేసిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కనక రాములు,వాసరి లింగారావు, బూర్గుల సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలి...





## -సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్...

**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని కస్తూర్బా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని అన్నారు దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ కృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మమత,పోలీస్ సిబ్బంది మోహన్,గోపాల్,ప్రణతి, శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

### సమన్వయంతో ముందుకెళదాం..

# జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్...









**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమగోదావరి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా భీమవరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గుంతలులేని రోడ్లు సాధనగా ముందడుగు కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఏపీ ఐసీసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు చినఅమీరం గ్రామంలోని జువ్వలపాలెంరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయన్ని సందర్శించి టిడిపి నాయకులతో ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. భీమవరం టౌన్ ఉండి రోడ్ లోని అల్లూరి శ్రీరామరాజు ఫంక్షన్ హాల్ యందు పశ్చిమగోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించారు.ఈసమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ,ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ పులపర్తి రామాంజనేయులు కనుమూరి రఘురామకృష్ణరాజు ఆరుమీల్లి రాధాకృష్ణ బోలిశెట్టి శ్రీనివాసు బొమ్మిడి నాయకర్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిలు పొత్తూరి ఆంజనేయరాజు వలవల మల్లికార్జునరావు (బాబ్జి) జనసేన నియోజకవర్గ ఇన్చార్జులు బన్నీ వాసు జుత్తిక నాగరాజు బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ పాక సత్యనారాయణ మరియు బిజెపి అసెంబ్లీ కన్వీనర్లు ఎన్డీఏ కూటమి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఇమ్మాన్యుయేలు చిల్డ్రన్ హెూమ్ లో

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పుట్టినరోజు వేడుకలు...






## కల్మషం లేని వ్యక్తి ప్రశాంత్...

**అక్షరవిజేత,భీమవరం :**

కల్మషం లేని వ్యక్తి సౌమ్యుడు స్నేహశీలి అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ప్రశాంత్ అని చిన అమిరం గ్రామం మాజీ సర్పంచ్ బుద్దరాజు శ్రీనివాస్ రాజు అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే అంజిబాబు కుమారుడు పులపర్తి వెంకట ప్రశాంత్ పుట్టినరోజు వేడుకలను జనసేన పార్టీ నాయకులు పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ ఆధ్వర్యంలో చిన అమిరంలోని ఇమ్మాన్యుయేలు చిల్డ్రన్ హెూమ్ లో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు బ్రేడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. హరి వర్ధన్, శివకృష్ణ మాట్లాడుతూ క్రీడా రంగంలో కూడా ప్రశాంత్ ఉన్నతస్థాయికి చేరుకోవాలని, మరెన్నో పదవులను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో మధు, రామాయణం శ్రీనివాస్, వీరమల్లు శ్రీనివాస్, బ్యాంక్ బాబీ, యర్రంశెట్టి అప్పారావు, యర్రంశెట్టి రాజేష్, కోనా శ్రీనివాస్, కొప్పినిడి భాస్కరరావు, యర్రంశెట్టి పవన్, యర్రంశెట్టి లక్ష్మణ్, చెరుకువాడ సతీష్, గుసిడి సూరిబాబు, వీర మహిళలు సూరిశెట్టి కల్పన, చినమిల్లి వల్లి, ప్రతిభ, వాసంశెట్టి పూర్ణమి, రావూరి బిందు, యాడ్ల శాంతి రాణి, చినమిల్లి అబ్బులు, కొత్తవాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట కుటుంబ సభ్యుల సర్వే అవగాహన సదస్సు



**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

నారాయణపేట జిల్లా కేంద్రంలో అంజన గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింట కుటుంబ సభ్యుల సర్వే) అవగాహన సదస్సును నారాయణపేట జిల్లా నాయకులు అభిజయ్ రెడ్డి మార్కెట్ చైర్మన్ సదా శివ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ మెంబర్స్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు ,మేధావులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ పట్టణంలో దస్తగీర్ అనే 84 సంవత్సరాల వృద్ధునిపై బురదగుడా సమీపంలో రెండు రోజుల క్రితం దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జమియత్ ఉలమా-ఎ-హింద్ నాయకులు కోరారు. వారు మాట్లాడుతూ.. నిత్యం మైనారిటీల పైన దాడులు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. అధికారులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



## రౌడీ షీటర్ పై పీడీయాక్ట్ వరంగల్ పోలీస్



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

రౌడీ షీటర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం వారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ వెంకటరత్నం , ందితుడికి హుజురాబాద్ సబ్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.

పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి దారుణముగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్ట్ చేసి జైలుకు తరలించగా , అలాగే గతంలో తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు, మరికొన్ని హత్య యత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్ళిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడి పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని.. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాటం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## సిపిఎం పెన్ పహాడ్ మండల
# మహా సభలను జయప్రదం చేయండి..



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఈ నెల 7వ తేదిన లింగాల గ్రామం లో జరుగు సిపిఎం మండల మహా సభల జయప్రదానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.. శనివారం నాడు లింగాల గ్రామం లో ఇంటి ఇంటి ప్రచారం లో బాగంగా 1996 లో సిపిఎం నుండీ మొదటి సారిగా ఎంపీపీ అయినా నల్లపు రామంజమ్మ, శ్రీను దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు..ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఎన్నో త్యాగాల చరిత్ర కలిగిన సిపిఎం ను తెలిసో తెలియకో వీడిన పూర్వ కమ్యూనిస్టులందరు తిరిగీ మాతృ సంస్థ లో చేరాలని కోరారు..బూర్జువా వర్గ పార్టీలు అధికారం కోసం లేని పోనీ వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు అమలు చేయలేక గుప్పి గంతలు పడుతున్నాయని ఆయన అన్నారు... సిపిఎం అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యలు తీసుకోని పోరాటాలు చేస్తున్నారని ఆయన అన్నారు..కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుల మత ప్రాంతీయ విభేదాలు సృష్టించి ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని ఆయన అన్నారు.. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పేదల కొనుగోలు శక్తి తగ్గి కార్పొరేటు ఆదాయలు రెట్టింపు అయ్యాయని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.. లేకుంటే పోరాడక తప్పదనారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరాబోయిన రవి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, సిపిఎం శాఖ కార్యదర్శి బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు

## నమ్మించి మోసం చేయడంలో ఆ రెండు పార్టీలు దిట్ట



అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో శనివారం నాడు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో సి.ఐ. టి.యు నర్సింహులపేట మండల శాఖ అధ్యక్షులు ఉస్మాన్, సి. పి. యం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నర్సింహుల పేట దంతాలపల్లి చిన్న గూడూరు మండలాల సి.పి. ఎం.7.వ మహాసభలు ఘనంగా నిర్వహించారు, తొలుత రైతు కూలీ సంఘం నాయకులు ఎనగండ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా సి.పి.ఎం పార్టీ పతాక ఆవిష్కరణ గావించారు, ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాదుల శ్రీనివాస్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేయడంలో దొందు దొందే అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు అని రైతుబంధు సంవత్సరానికి 15000 ఇస్తామని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని వానాకాలం సీజన్ ముగిసి యాసంగి మొదలవుతున్న ఇంతవరకు అతిగతి లేదని ఎద్దేవ చేశారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, నల్లధనాన్ని వెనుకకు తీసుకొచ్చి పేద ప్రజల ఖాతాలలో జమ చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా పేదల ఖాతాలలో జమ చేయలేదని గుర్తు చేశారు, వామపక్ష పార్టీలకు ప్రజా ఉద్యమాలు కొత్త ఏమికాదని, అమరుల త్యాగాలను మరువలేమని, ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజా ఉద్యమాలు చేసి ప్రభుత్వాలమెడలు వంచైనా హామీలను సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల వీరన్న, కొమ్మినేని రాజేశ్వర్, కె.వి.పి.ఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్, కురంది సురేష్, స్వామి పరుశరాములు నరేష్,తదితరులు పాల్గొన్నారు

## విజయ సాయి హాస్పిటల్ లో
## యజమాన్యం కుటుంబ సభ్యుల దీపావళి సంబరాలు



### -డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్, దివ్య గౌడ్,

అక్షర విజేత, తాండూరు

తాండూర్ పట్టణంలోని చించోలి రోడ్డు విజయసాయి హాస్పిటల్ యజమాన్యం ఒకే కుటుంబానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ డెంటల్ స్పెషలిస్ట్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్ జనరల్ స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య గౌడ్ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ దీపావళి పండుగ సందర్భంగా విజయ సాయి హాస్పిటల్ లో దీపావళి కాంతులతో దగదగ లాడింది సాంప్రదాయ గతిలో దీపావళి పర్వదినం వైభవంగా శ్రీ లక్ష్మీదేవి పూజా హారతి భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు



అనంతరం సంప్రదాయ బద్దంగా కాకర్స్ వెలిగించారు. ప్రతి ఒక్కరి జీవితా లలో చీకటి తొలగి కొత్త వెలుగుతో అష్టశ్వర్యాలతో సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

# రోడ్ల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం...





**-గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలోని అన్ని రోడ్లు గోతులే...**

**-రోడ్లు గుంతలను పూడ్చేందుకు రూ 800 కోట్లు మంజూరు...**

**-జిల్లాలో రూ 1,699 లక్షల వ్యయంతో 74 రోడ్ల మరమ్మత్తులు...**

**-గుంతలు లేని రోడ్లకు శంకుస్థాపన చేసిన ఇన్ ఛార్జ్ మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే అంజిబాబు, జిల్లా కలెక్టర్ నాగరాణి...**

అక్షరవిజేత,భీమవరం :

రోడ్ల అభివృద్ధి ద్వారా మెరుగైన జీవన విధానం కలగజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం చినఅమిరం కూడలిలో గుంతలు లేని రోడ్లు ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులను జిల్లా ఇన్ చార్జ్ మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా పెద్ద పెద్ద గోతులతో ప్రయాణానికి వీలులేని విధంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రోడ్లను అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను గుంతలు లేకుండా రోడ్డుకు సమాంతరంగా మరమ్మత్తులు చేపట్టేందుకు పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని రోడ్లు గుంతలను పూడ్చే మరమ్మత్తు పనులకు రూ 800 కోట్లు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలో రూ 1,699 లక్షల వ్యయంతో 7 నియోజక వర్గాల్లోని 74 రోడ్ల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, రానున్న వారం రోజుల్లో రూ 3,125 లక్షల వ్యయంతో మరో 114 రోడ్లకు మరమ్మత్తులను సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసే లక్ష్యంతో చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా మెరుగైన రహదారి వ్యవస్థ ఉండాలని, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు మెరుగైన పాలనా అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇప్పటికే పింఛన్లను ఎక్కువ మొత్తంలో పెంచి అందిస్తున్నామని, మహిళలకు ఆసరాగా ఉచితంగా మూడు సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయి రహదారుల ఏర్పాటుతోపాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి రవికుమార్ తెలిపారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో కలిసికట్టుగా భీమవరం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సంక్రాంతి నాటికి అన్ని రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, టీడీపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, టౌన్ హాల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్రరావు, వబిలిశెట్టి రామకృష్ణ, ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా రహదారులు భవనాల శాఖ అధికారి ఏ శ్రీనివాస్, డిఈ ఈ పివి రామరాజు, ఏఈ రాజశేఖర్, తాహసిల్దార్ రావి రవికుమార్, మద్దుల రాము, బుద్ధరాజు శ్రీనివాస రాజు, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు నర్ని తాతాజీ, కాగిత సురేంద్ర, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, జనసేన టీడీపి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం లో ఉచితం గ్యాస్ సిలిండర్ల పధకాన్ని ప్రారంభం..శాసన సభ్యురాలు దివ్య.



.అక్షర విజేత కోటనందూరు.

చంద్రన్న పాలనలో దీపం పథకాన్ని అమలు చేసి ఆడబిడ్డలను కట్టెల పొయ్యిల కన్నీటి కష్టాలకు వీడ్కోలు పలికిందీ తెలుగు దేశం ప్రభుత్వం.అందుచేతనే ప్రతిమహిళకు దీపం పథకం కింద గ్యాస్ స్టవ్ సమకూర్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది.కానీ అమాంతంగా రెక్కలు కట్టుకున్న గ్యాస్ ధరలు పేదోళ్ళకు పెనుభారమైయ్యాయి.ఆర్థిక భారంతో పేద మహిళలు చితికి పోకూడదని భావించిన చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పధకాన్ని సూపర్ సిక్స్ లో చేర్చారు.పార్టీ అధికాంలోకి వచ్చింది.సూపర్ సిక్స్ పధకాల వడ్డన ప్రారంభించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం దీపం టూ కింద ఉచిత గ్యాస్ పధకాన్ని దీపావళి శుభ సందర్భంగా అమలులోకి తీసుకుని వచ్చింది.ఈనేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య తుని నియోజకవర్గంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పధకాన్ని లాంచ్ చేసారు.టౌన్ టీడీపీ అధ్యక్షుడు మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో తుని పట్టణంలో దీపం టూ ఉచిత పధకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య



**అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోకబాబు,**

యువనేత యనమల రాజేష్ తో కలిసి హాజరైయ్యారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నేతలతో కలిసి పూలమాలలతో ఎమ్మెల్యే యనమల దివ్య నివాళ్ళు అర్పించారు.ఉచిత గ్యాస్ సిలిండర్ల ను మహిళలకు అందజేసిన యనమల దివ్య వారితో కొద్దిసేపు ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.అలాగే కోట నందూరు మండలం లో మండల టిడిపి అధ్యక్షుడు గాడి రాజుబాబు అద్యక్షతన సినియర్ నేత యనమల రాజేష్ తో వచ్చి నా శాసన సభ్యురాలు దివ్య బిళ్ళ నందూరు గ్రామంలో కుటమి నేతలు స్వాగతం పలికారు.దీపం టూ ఉచిత సిలిండర్ల పంపిణీ కి విచ్చేసిన శాసన సభ్యురాలు దివ్య కుమహీళలు మంగళ హారతి లతో బ్రాహ్మ రథం పటారు.ఈకార్యక్రమంలో కూటమి నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, మాజీ చైర్ పర్సన్ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్ రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, బాలాజీ, అల్లు రాజు,బోడపాటి శ్రీను, అప్పారావు,సిద్ధాంతపు సత్తిబాబు,జల్లు వాసు, ఎస్కే వల్లీ, జి.అచ్చియ్యనాయుడు,పి.బాస్కరసత్యనారయణ,ఎ.రమేష్ బైలపూడిశ్రీరామూర్తి,యమ్.బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు రామన్నపాలెం హైస్కూల్ విద్యార్థులు ఎంపిక





అక్షర విజేత, దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో అండర్ 17, బాలుర, బాలికలు, అండర్ 14 బాలురు, బాలికల ఎంపిక పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల9, 10,11,తేదీలలో చింతలపూడి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు బాల బాలికలు ఎంపికయ్యారు. అని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్ తెలియజేశారు. ఈ పోటీలకు దేవరపల్లి హై స్కూల్ పిడి ఓ నాగరాజు, తలారి సరస్వతి, తదితర పీడీలు, పీ ఈ టి.లు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 17 బాలికల, బాలుర. అండర్ 14 బాలుర, బాలికల టెన్నికాయిట్ ఎంపిక పోటీలలో రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను హై స్కూల్

## మెగా సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరం






**-జే,బీ హాస్పిటల్ చించోలి రోడ్డు భారత్ పెట్రోల్ పక్కన తాండూర్**

**-ఉచిత రిజిస్ట్రేషన్, కన్సలేషన్, కౌన్సిలింగ్**

**-తేదీ 03/11/2024 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు**

అక్షర విజేత,

తాండూర్ సృష్టిలో అందరికంటే అమితమైన ప్రేమని పంచేది అమ్మ కనిపించని దైవం కన్న కనిపించే అమ్మ నిన్ను అందుకే అమ్మ అందరికీ ఎంతో ప్రత్యేకం అమ్మగా పిలవబడడం అనేది దేవుడు ఇచ్చిన గొప్ప వరం కొత్తగా పెళ్లయిన అమ్మాయి ఎప్పుడు బిడ్డకి జన్మనిద్దాం అని ఆత్రుత తో ఎదురుచూస్తుంది. కానీ మారుతున్న జీవన శైలి మానసిక ఒత్తిళ్లు అధిక బరువు థైరాయిడ్. హార్మోన్స్ ప్రాబ్లమ్స్ ట్యూబల్ బ్లాక్స్. అండ పిండా ఆశయంలో నీటి బుడగలు. కనితాల ఇన్ఫెక్షన్స్. ఇలా అనేక సమస్యల వల్ల నేడు మాతృత్వానికి దూరం అవ్వాల్సి వస్తుంది. కారణాలు ఏమైనా సరే అమ్మ అమ్మ లనుకునే వారికి సంతనం లేని లోపాలని సరి చేసే మాతృత్వాన్ని ఇస్తుంది సక్సెస్ ముందంజలో దూసుక పోతుంది హైదరాబాద్ ఫేర్టిలిటే సెంటర్ ఆదివారం సంతనం లేని దంపతులకు ఉచితంగా మనతాండూరు పట్టణంలోని జే , బీ హాస్పిటల్ భారత్ పెట్రోల్ బంక్ పక్కన చించోలి రోడ్డు నందు డాక్టర్ ,కళ్యాణ్ మోహన్ రావు,

డాక్టర్ ,సృజన కళ్యాణ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వారు డాక్టర్, స్వప్న చిక్కురి ఎంఎస్, ఓ బిజీ, ఫ్యామిలీ స్పెషలిస్ట్, గ్రైనకాలజిస్ట్, దంపతులకు ఉచిత సలహా సూచనలు ఆదివారం ఉచిత సంతాన సఫల్యత శిబిరం నిర్వహిస్తున్నారు. ఫోన్ నెంబర్ 8977758283

## సాయి, మిత్రబృందం ఆధ్వర్యంలోపులపర్తి ప్రశాంత్ జన్మదిన వేడుకలు...



**-భీమవరం 19 వార్డులో గల పట్టణ వృద్ధా శ్రమం లో పండ్లు పంపిణీ మరియు అందరికీ భోజనం...**

అక్షరవిజేత,భీమవరం:

పశ్చిమగోదావరి జిల్లా భీమవ రంలో పులపర్తి రామాంజనే యులు తనయుడు పులపర్తి ప్రశాంత్ జన్మదిన సందర్భంగా వారి అభిమానులు . శ్రీనివాస్, తేజ, సాయి, మిత్రబృందం ఆధ్వర్యంలో భీమవరం 19 వార్డులో గల పట్టణ వృద్ధా శ్రమం లో పండ్లు పంపిణీ మరియు అందరికీ భోజనం పెట్టి వారి ఆశీర్వాదాలు పుల పర్తి ప్రశాంత్ కు అందజేశారు. వారు మాట్లాడుతూ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు తనయుడు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పులపర్తి ప్రశాంత్ మరెన్నో పుట్టినరోజులు జరు పుకోవాలని, వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిం చాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నామని వారి తరఫున ఈ చిరు కార్యక్రమం నిర్వహి స్తున్నామని మాకు సహకరిం చిన మన సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు



## ఎస్సార్ కె అండ్ కె ఎస్ ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా భారీగా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులు



అక్షర విజేత, గోపాలపురం

నల్లజర్ల లోని ఎస్ ఆర్ కె కె ఎస్ ఆర్ కళాశాల ఆవరణలో శనివారం వికాస ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు ఆర్గనైజర్, పి. సమర్పణ తెలియజేశారు. ఈ మేళా కి 792 హాజరు కాగా 262 మందికి నియామక పత్రాలు అందచేసినట్టు ఆయన తెలిపారు మిగతా వారికి రెండో రౌండ్ ఇంటర్వ్యూ అనంతరం తగు నియామక పత్రాలు అందజే యునున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరా వంశీ(ఎన్ ఆర్ఐ),కళాశాల చైర్మన్ శ్రీమతి కంఠమని వసుంధర దేవి, సెక్రటరీ %ఃడ% కరెస్పాండెంట్ గన్నమనేని దొరయ్య ,కళాశాల డైరెక్టర్స్ , ప్రిన్సిపాల్ అజయకుమార్ , అధ్యాపక ,ఆద్యాపకేతర సిబ్బంది .విద్యార్థులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు, ఉద్యోగ ఆశావహులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ అందించిన తోట సీతారామలక్ష్మీ ...





అక్షరవిజేతభీమవరం:

తెలుగుదేశంపార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యా ప్తంగా ప్రారంభించగా భీమవరం పట్టణం14 వార్డులో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ను అందజేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలోని పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని అందులో భాగంగా వంటగ్యాస్ సిలిండర్లను సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించామని తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ వైసీపీ జగన్ పాలలో రాష్ట్రం దివాలా తీసి ఆర్థిక కష్ట నష్టాల్లో నెట్టారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తూ ఈరోజు ఉచితగ్యాస్ సిలిండర్లను అందించడం హర్షనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ముందుగా భీమవరం పట్టణం మావుళ్ళమ్మ దగ్గర అమరజీవి స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ భీమవరం నియోజకవర్గం పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు,టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు,టిడిపి నాయకులు గునుపూడి తిరుపాల్, మైలాబత్తుల ఐజాక్ బాబు, గంట త్రిమూర్తులు ,మద్దుల రాము,కోళ్ల నాగబాబు లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు మరపట్ల శ్యాంబాబు ఎండి ఫిరోజ్ నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు మంతి గణపతి కకొంద్రు శ్రీనివాస్ కొరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి గొలగాని రమేష్ భూపతిరాజు బుజ్జిరాజు తుంపూడి వెంకటకృష్ణగుప్త మండవల్లి ఈశ్వర్ పామర్తి వెంకటరా మయ్య మల్లువలస రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

### ప్రమాదరహిత రోడ్లే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం

# మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి





**-మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్**

**- కోసిగి-పెద్దతుంబలం రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభం**

అక్షర విజేత మంత్రాలయం.

మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి రహదారి మరమ్మత్తులు రెండు కోట్ల రూపాయలతో పనులను చేపట్టనున్నారు. అందులో ఈరోజు కోసిగి -పెద్దతుంబలం రహదారి మరమ్మతు మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. భూమిపూజ అనంతరం ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సులభతరం మరియు ప్రమాద రహిత రోడ్లు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యం. గత వైసీపీ ప్రభుత్వంలో భారీ గుంతలతో అధ్వానంగా మారిన పల్లెల రహదారులను మరమ్మతులు చేయడానికి దాదాపు రెండు కోట్ల వరకు నిధులు మంజూరు చేశారు. %=ఒదీ% రోడ్లు ఇప్పటికే సీఎం చంద్రబాబు 600 కోట్లు మంజూరు చేశారు. అవసరమైతే ఇంకా 300 కోట్లు ఇవ్వడానికి కూడా రెడీగా ఉన్నారని. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 500 కిలోమీటర్ల తారు రోడ్ల మరమ్మత్తుల పనులను ఒకేసారి ప్రారంభించామని టిడిపి ఇంచార్జ్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తురెడ్డి,రామిరెడ్డి,జ్ఞానేష్, బిజెపి రాముడు,వక్రని వెంకటేష్,నర్సిరెడ్డి,అరివిలి వీరేష్,కోసిగయ్య, సొట్టన్నా,వీరారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పదవ తరగతి నుండే భవిష్యత్ లో

# చదివే కోర్సులపై పూర్తి అవగాహన కలిగిఉండాలి...





**-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు హితవు....**

అక్షరవిజేత,భీమవరం:

సోమవారం పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఏయే కోర్సులు వుంటాయి, ఏమి చదవాలి, తదితర విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉపాధ్యాయులు ఈ విషయమై విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంజనీరు, మెడికల్ విద్య అభ్యసించాలి అనుకోకుండా సాంకేతిక విద్యా అవకాశాలపై ఆలోచన చేయాలని అన్నారు. విద్యార్థులు వారు చదువుతున్న పాఠ్యాంశాల నందు పలు ప్రశ్నలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బోర్డ్ మీద స్వయంగా ఒక విద్యార్థితో ఒక అంశాన్ని చెప్పించి, అదే అంశంపై జిల్లా కలెక్టర్ విద్యార్థులందరికీ స్వయంగా వివరించారు. చదువు ఒక్కటే కాదని అన్ని అంశాలలో రాణించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్తారని తెలిపారు. వ్యవసాయ విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మిమ్మల్ని పోషించడానికి మీతల్లిదండ్రులు మిమ్మల్ని వదిలి విదేశాలకు వెళ్లి సంపాదించే పరిస్థితి మీ అందరికీ తెలిసిందేనని, వారు ఎంతో మీకోసం శ్రమిస్తున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మీరందరూ బాగా చదువుకుని రాణించాల న్నారు. మీరు చదువు ద్వారా ఉన్నతంగా మంచి స్థానంలో ఉండి మీ తల్లిదండ్రులు కూడా మీవద్దనే ఉండే పరిస్థితి మీరే కలగజేయాలని ఈ సందర్భం గా హితవుపలికారు. ఈ సంద ర్భంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి.రా ము, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# పకడ్బందీగా నిర్వహించాలి.డి ఆర్ డి ఏ అదనపు పిడి నూరుద్దీన్





**అక్షర విజేత తిరుమలాయపాలెం**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశించిన ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి నిర్దేశించిన సమయం కల్లా కుటుంబ సర్వే పూర్తి చేయాలి. పాలేరు నోడల్ అధికారి డి ఆర్ డి ఏ అదనపు పిడి నూరుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం లోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నవంబర్ ఆరో తేదీ నుండి సుమారు పది రోజుల వరకు అన్ని జిల్లాల్లో అన్ని గ్రామాల్లో ఇంటింటి సమగ్ర సర్వేను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో తిరుమలయపాలెం మండలంలోని నిర్దేశించిన సమయం కల్లా సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తిచేయాలని దీనిలో గ్రామంలో జనాభా ప్రాతిపదికన 175 ఇండ్లకు ఒక బ్లాక్ ఏర్పాటు చేసి 150 ఇండ్లకు లకు ఒక ఎనిమినేటర్ సూపర్ వైజార్ కోఆర్డినేషన్ గా ఉంటారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు సర్వేలో పాల్గొంటారు. ఈ సర్వేలో అత్యంత ప్రాధాన్యత కుటుంబాలను గుర్తించడం కుటుంబ జనాభా ఆర్థిక పరిస్థితి కుటుంబ నేపథ్యం భూ వివరాలు కుటుంబ యజమాని చేస్తున్న వ్యాపారంలోని వ్యవసాయం ప్రభుత్వ ఉద్యోగం ప్రైవేటు ఉద్యోగం ఒప్పంద కార్మికులు కులవృత్తులు చిరు వ్యాపారాలు బ్యాంకు ఖాతా ఉందా లేదా అని కుటుంబంలోని పిల్లలు పై చదువులకై వెళ్లిన దేశాల వివరాలు వారు విద్యకు సంబంధించిన వివరాలు పరుగు రాష్ట్రాల్లో ఉంటే వాటి వివరాలు జాబితాలో పొందుపరిచిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు పొందుపరచాలని వివరించారు. మొదట ఎంపీఓ సూర్యనారాయణ కుటుంబ సర్వే పై పూర్తిగా ఫిలిం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్ ఎంఈఓ శ్రీనివాసరావు ఎంపీఓ సూర్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లహరి సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు ప్రభుత్వ ఉపాధ్యాయులు దమ్మాయిగూడెం పంచాయతీ కార్యదర్శి రమేష్ మండలలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రహిత రహదారులే కుటమి ప్రభుత్వ లక్ష్యం.....

# కుమ్మరి లోవలో మరమ్మతు పనులను ప్రారంభించిన.. శాసన సభ్యురాలు దివ్య





**అక్షర విజేత కోటనందూరు.**

భారమంతా భుజానేసుకున్న చంద్రబాబు ప్రజలకు సురక్షిత,సుఖమయమైన ప్రయాణం అందించేందుకు నడుంబిగించారు.ప్రయాణికుల భద్రత దృష్ట్యా మిషన్ పాట్ హెూల్ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది..తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ(గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టింది.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈకార్యక్రమానికి ఎమ్మెల్యేలు శుభారంభం గావించారు.ఇఃదులోభాగంగా తుని ఎమ్మెల్యే యనమల దివ్య తుని మండలం కుమ్మరి లోవకు సమీపంలో గల పోలవరం కాల్వ వద్ద రోడ్డు మరమ్మతులను ప్రారంబించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం రాష్ట్రంలోని రహదారుల మరమ్మత్తులకు 826 కోట్ల రూపాయలను విడుదల చేసింది అన్నారు. వచ్చే జనవరి నాటికి గుంతలు రహిత రోడ్లను తీర్చిదిద్దమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఇందులో భాగంగా తుని నియోజకవర్గంలోన రోడ్ల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందన్నారు . అనంతరం కుమ్మరిలోవలో ఎమ్మెల్యే యనమల దివ్య పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ఎల్ రాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్, స్థానిక నాయకులు జక్కాన రామునాయుడు, పోతల రాంబాబు గేదెల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్డు మరమ్మతుకు భూమి పూజ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

–మిషన్ పాట్ హెూల్ ఫ్రీ కి నాలుగు కోట్ల 30 లక్షలు పనులు ప్రారంభం

**అక్షర విజేత, గోపాలపురం నియోజకవర్గం**



గోపాలపురం నియోజకవర్గానికి, మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతలు పడిన రోడ్లను అత్యవసరంగా పూడ్చేందుకు) లో భాగంగా నాలుగు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. నల్లజర్ల మండలం దూబచెర్ల నుండి జి కొత్తపల్లి మీదుగా ద్వారకాతిరుమల. దూబచర్ల నుండి అయ్యవరం మీదుగా ద్వారకాతిరుమల వెళ్లే రహదారి. ఎర్నగూడెం నుండి త్యాజంపూడి. లక్ష్మీపురం. వెళ్లే రోడ్లు గత ఐదేళ్లుగా పూర్తిగా పాడైపోయి వర్షం పడితే కనీసం వాహనాలు తిరిగేందుకు లేకుండా పోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరమ్మత్తుల నిమిత్తం నాలుగు కోట్ల 30 లక్షల రూపాయలు నిధులను తెచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా శనివారం దూబచర్ల నుండి జి కొత్తపల్లి వెళ్లే రహదారిలో ఆయన కొబ్బరికాయ కొట్టి గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని అధికారులు నాయకుల సమక్షంలో పనులు ప్రారంభించారు. దూబచర్ల నుండి అయ్యవరం మీదుగా ద్వారకాతిరుమల దూబచర్ల నుండి జి కొత్తపల్లి ఈ రెండు రోడ్లు సెంట్రల్ గవర్నమెంట్ సహకారం తీసుకుని మరింత అభివృద్ధి చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పంచాయతీరాజ్ కిందకు వచ్చే టటువంటి కొత్త రోడ్లు నిర్మాణానికి సుమారు 26 కోట్ల రూపాయలకు ప్రతిపాదన ఇచ్చామన్నారు అదేవిధంగా ఆర్ అండ్ బి వారికి కూడా అనేక ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఇటీవల గుంతల రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలకు గత పాలకులే కారణమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో దూబచర్ల సర్పంచ్ తాడిగడప బాలయ్య మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ. ఏలూరు టిడిపి పార్లమెంటు పరిశీలకులు షేక్ మీరా సాహెబ్, నాయకులు కూచిపూడి ఉదయ భాస్కరరావు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అవినీతిని అంతం చేయడంలో ఎసిబి వేగవంతం... అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకుంటేనే దేశ ప్రగతి .. ఎసిబి సిఐ బాలకృష్ణ...



**అక్షరవిజేత,భీమవరం :**

అవినీతిని అంతం చేయడంలో ఎసిబి వేగవంతంగా పని చేస్తుందని ఉమ్మడి గోదావరి జిల్లాల ఎసిబి సిఐ బాలకృష్ణ (ఏలూరు) అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకుంటేనే దేశ ప్రగతి అని అన్నారు. అవినీతిని అరికట్టడం వల్ల సమ సమాజ స్థాపన జరుగుతుందని అన్నారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ నీతి నిజాయితీతో ప్రతి వ్యక్తి ముందుకు సాగితే అవినీతిని కుంకటి వేళ్ళతో అంతం చేయవచ్చని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ లంచ గొండితనం, భు ఖబ్జాలు పెచ్చు పెరిగిపోతున్నాయని, చట్టాలు ఎన్ని ఉన్నా అవినీతికి అంతం లేకుండా పోతుందని అన్నారు. అనంతరం అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, వడుపు గోపి, పుప్పాల శేషు, తోట రామ్మూర్తి, శ్రీరామచంద్ర మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎమ్మెల్సీ ఓటరుగా తప్పక నమోదు చేసుకోవాలి



**అక్షరవిజేత నర్సింహులపేట**

మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండలంలోని మోడల్ స్కూల్, కె.జి.బి.వి , జిల్లా పరిషత్ నర్సింహులపేట, పెద్ద నాగారం పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ యువకుడు విద్యారంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న పి.ఆర్.టి.యు టి.జి.ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పి. ఆర్. టి. యు. ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, రాష్ట్ర బాధ్యులు కే ఎల్లారెడ్డి,వెన్నం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , నరేందర్ , గౌస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న వ్యక్తి ప్రశాంత్...ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏసిఎ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పుట్టినరోజు వేడుకలు...



**అక్షరవిజేత,భీమవరం :**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే అంజిబాబు కుమారుడు పులపర్తి ప్రశాంత్ పుట్టిన రోజు వేడుకలను నందమూరి యువసేన జిల్లా అధ్యక్షుడు, టీడీపి భీమవరం సీనియర్ నాయకులు చిరుకూరి రామకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కేక్ కట్ చేసి మాట్లాడారు. టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రొటొకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమల రావు, మాజీ కౌన్సిలర్ మెంటే గోపి, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి, సౌమ్యుడు ప్రశాంత్ అని, క్రీడాకారుల్లో ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో చిరుకూరి రామకృష్ణ చౌదరి, మద్దుల రాము, పెద్ది రాజు, విజ్జురోతి రాఘవులు, జనసేన మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, మంగదోడ్డి మహేంద్ర, చల్లా రాము, శివకవి సాంబమూర్తి, ఆకుల కృష్ణ, బ్యాంక్ బాబీ, నాగిడి శ్రీనివాస్, కొల్లాటి నరసింహ స్వామి, కొల్లటి శేఖర్, మల్లువలస రఘుబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ...100 శాతం పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశాలు...



**అక్షరవిజేత,పాలకోడేరు:**

శుక్రవారం పాలకోడేరు మండ లం మోగల్లు గ్రామం సచివాల యం-1 పరిధిలో ఎన్టీఆర్ భరో సా పెన్షన్ పంపిణీ కార్యక్రమా న్ని పరిశీలించారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారుని ఇంటి వద్దనే పెన్షన్ సొమ్మును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రా హుల్ కుమార్ రెడ్డి అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ ఒకటో తేదీనే నూరు శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్య లు తీసుకున్నామని అన్నారు. పెన్షన్ దారులు ఎవరు ఇబ్బం ది పడకుండా అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అంద జేయాలని ఆదేశించడం జరి గిందన్నారు. ఒక్క మాగల్లు సచివాలయం 1 పరిధిలో వృద్ధులు, వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు 606 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు పెన్షన్ తో పాటు పి డి ఎస్ సరుకులు పంపిణీ కూడా అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షలు లబ్ధిదారులకు రూ.96 కోట్లు ఉదయం నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. ఈరోజు సాయంత్రం కల్లా 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయటం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ మీకు ఎప్పటినుండి పెన్షన్లు వస్తున్నాయి ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారా అంటూ పెన్షన్ దారులను వివరాలును అడిగి తెలుసుకున్నారు. మాకు ఉదయాన్నే ఇంటికి తీసుకువచ్చి అధికారులు పెన్షన్ అందిస్తున్నారని ఎటువంటి ఇబ్బంది లేదని లబ్ధిదారుల చెప్పగా జెసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## క్రైస్తవుల వ్యక్తిగత సమాచారం మీకెందుకు...హిందువుల వ్యక్తిగత సమాచారాన్ని మేము అడుగుతున్నామా..



### -క్రైస్తవుల సమాచారాన్ని సేకరిస్తున్న ప్రసన్న కుమార్ను అరెస్టు చేయాలని ఎపిసీపీఏ, జిడివి ఫౌండేషన్, ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ డిమాండ్..

**అక్షరవిజేత,భీమవరం:**

క్రైస్తవుల వ్యక్తిగత సమా చారాన్ని సేకరించవాల్సిన అవసరం మీకెందుకు అని, హిందువుల వ్యక్తిగత సమాచా రాన్ని మేము అడుగుతు న్నామా అని ఎపిసీపీఏ, జిడివి ఫౌండేషన్, ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ప్రశ్నించా రు. భీమవరం చినపేటలోని చర్చ్ లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎండి ఇస్మాయేలు, జిడివి ఫౌండేషన్ ఫౌండర్ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ పాలకొల్లుకు చెందిన పీ ప్రసన్న కుమార్ క్రైస్తవుల చర్చ్, పాస్టర్ల వివరాలను వ్యక్తి గత భద్రత సమాచారాన్ని సేకరిస్తున్నారని, అటువంటి వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులకు భద్రత కల్పించా ల్సిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని, దీనిపై జిల్లా కలెక్టర్ నాగరాణి దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. ఆర్ టిఐ పేర్లతో వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తే మేము కూడా అదే రీతిలో వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తామని, వెంటనే ప్రసన్న కుమార్ పై చర్యలు తీసుకోకపోతే ఉద్య మిస్తామని హెచ్చరించారు.

### పాప మృతి.పేట వరలక్ష్మి హాస్పిటల్ వద్ద బంధువుల ఆందోళన.

**అక్షర విజేత చిలకలూరిపేట**

పట్టణంలోని స్థానిక ఎన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురుగా వరలక్ష్మి హాస్పిటల్ నందు రెండు రోజుల క్రితం ఒక పాపను ఆరోగ్యం బాగాలేదని హాస్పటల్లో చేర్చగా,ఈరోజు ఆ పాపను వరలక్ష్మి హాస్పిటల్ లొ అస్వస్థత చేరిందని,సీరియస్ గా ఉంది గుంటూరు తీసుకెళ్లాలని డాక్టర్ చెప్పారని బంధువులు తెలిపారు.అనంతరం గుంటూరు వేదాంత హాస్పిటల్ తీసుకొని వెళ్లి డాక్టర్ పరిక్ష చేసి పాప మృతి చెందిందని తెలిపారు.వరలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ నిర్లక్ష్యం వల్లే తమ పాప మృతి చెందిందని హాస్పిటల్ వద్ద బంధువుల ఆందోళన..... తల్లిపేరు ఆల్లిమా, తండ్రి మస్తాన్ వలి, మృతురాలు అక్ష పాప 11 నెలల.....పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమిషన్





**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈనెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాల న్నారు. అదేవిధంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే లో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్లు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మీ లకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగాం జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. హనుమకొండ కలెక్టరేట్లో సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజాభిప్రాయాలను బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరించింది. సుదీర్ఘంగా సాగిన బీసీ కమిషన్ విచారణలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుండి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను స్వీకరించారు. రిజర్వేషన్లు, కులాల స్థితిగతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతోపాటు లిఖితపూర్వకంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మి స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమిషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్జీలను బీసీ కమిషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయక కేంద్రం తోపాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలో అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల వారీగా కేటాయించిన సమయంలో బీసీ కమిషన్ బృందం వివిధ కుల సంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విజ్ఞప్తులను అందించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న స్థితిగతులను, దామాషా ప్రకారం అందాల్సిన వాటి వివరాలను నివేదించారు. తమ తమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు, ప్రాతినిధ్యం, రాజకీయాల్లో బీసీలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి

**- తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి**

**అక్షర విజేత గద్వాల ప్రతినిధి:**



గద్వాల జిల్లా తెలంగాణలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంఈఓ కేజీబీవీలు డిఇఓలతో విద్యా వ్యవస్థపై సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు సూచనలు ఇవ్వాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్య ఉందని విద్యార్థుల నిష్పత్తి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు కళాశాలలకు వెళ్ళేందుకు రవాణా సౌకర్యం కూడా కావాలన్నారు. పలు రంగాల నుండి సూచనలు సలహాలు స్వీకరించి ముఖ్యమంత్రికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి పాఠశాలలో కళాశాలలో ఉన్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు విద్యార్థులను బడికి పంపే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో హై స్కూల్ ఏర్పాటు చేయాలని అలాగే జూనియర్ కళాశాలలోవిస్తరించాలన్నారుగద్వాలలో డైట్, డి ఈ డి కళాశాలలను ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాలలకు హాస్టల్ వసతి కల్పించాలన్నారు. కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి చారకొండ వెంకటేష్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ, తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని జిల్లాకు ప్రత్యేకంగా విద్యా ప్యాకేజీ ప్రకటించాలని కమిషన్ కు సూచించారు. ఈ సందర్భంగా 109 సమస్యలు విన్నవించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో పర్యటించి అక్షరాస్యతా శాతం పెంచేందుకు కృషి చేస్తారని తెలిపారు.ఇంకా ఏవైనా సలహాలు సూచనలు ఉంటే,సలహాలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదరపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు , కమిషన్ సభ్యులు ప్రో. జ్యోష్ణ, శివారెడ్డి, రాచకొండ వెంకటేష్, విశ్వేశ్వరయ్య, యం.బి.ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, ఎంఈఓ లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు ఆకస్మిక తనిఖీ..

# జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి...





**అక్షరవిజేత,మోగల్లు:**

శుక్రవారం మోగల్లు గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గ్రామంలోని 25, 28 నెంబర్ రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా తూకాన్ని తనిఖీ చేశారు. పంపిణీలో అవకతవకలు జరగకుండా, ఒక్క ఫిర్యాదు రాకుండా సకాలంలో పంపిణీ జరగాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా తక్షణం చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. చౌక ధరల దుకాణం షాపులో స్టాకు రూమ్, రిజిస్టర్ లను పరిశీలించారు. రిజిస్టరులో ఉన్న స్టాకు ప్రకారం రూమ్ లో ఉన్న స్టాకును లెక్కించారు. కందిపప్పు, పంచదార తదితర రేట్లు సరుకులు బోర్డుపై ఉంచాలన్నారు. పౌర పంపిణీ ద్వారా పేదల కొరకు ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం, నిత్యవసర సరుకులను అక్రమంగా అమ్మిన వారి పైన కొనిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం పేదల కొరకు సరఫరా చేస్తున్న బియ్యం కందిపప్పు, పంచదార వంటి సరుకులను కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించే బాధ్యత మనపై ఉందన్నారు. రేషన్ డీలర్స్ మరియు ఎం.డి.యు ఆపరేటర్స్ క్రమం తప్పకుండా తహాశీల్దారు కార్యాలయంలో సమావేశాలు నిర్వహించి వారికి పంపిణీపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు, సూచనలు జారీ చేయాలన్నారు. పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే నిత్యవస వస్తువులు నాణ్యతలో గాని, తూకంలో తరుగుదలగాని ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ విధానంలో ఎటువంటి అవకతవకలు జరిగిన సంబంధించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అనంత రం మోగల్లు కోరుకొల్లు రహదారి పక్కన పోరంబోకు స్థలంలో నివాసం ఉంటున్న వారి ఇంటిని పరిశీలించి ఇంటి పన్ను కడుతున్నారా అని ఆరా తీశారు అధికారుల నుండి కట్టడం లేదని సమాధానం రావడంతో లేఅవుట్ లో స్థలం కేటాయించి ఆక్రమణ తొలగిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంలో తహసిల్దార్ ఎన్.బి.విజయలక్ష్మి, ఎం డి ఓ వి. రెడ్డియ్య, గ్రామ సర్పంచ్ మల్లీ పూడి కృష్ణకుమారి, సివిల్ సప్లై డిటి జి .ఆది శేషయ్య, సచివాలయం కార్యదర్శులు సుజాత, వీరమల్లు మహాలక్ష్మి, వీఆర్వో పి.సురేష్, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా ... పాగుంట వెంకన్న స్వామి

## రథోత్సవం రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు





### - అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రథోత్సవం లాగారు రథోత్సవాన్ని ప్రారంభించారు

**అక్షర విజేత గద్వాల జిల్లా/కేటి దొడ్డి**

గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేవాలయం లో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ జాతర సందడి మొదలైంది. జోగుళాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)ప్రారంభమైనాయి. నేటి నుంచి తెలంగాణలో జాతర్ల సందడి మొదలైంది.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో పాడి పంటల తో కళకళాలడాల ని నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను.జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపిపి విజయ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు చక్రధర్ రావు ఉరుకుంద, నవీన్ రెడ్డి యుగంధర్ గౌడ్, రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ , అమరేష్, గోపి, శేఖర్ రెడ్డి పవన్ రెడ్డి, గోవిందు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బహిరంగ విచారణ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్






**అక్షర విజేత కాజిపేట**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ బృందం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణ ముందు భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభానికి ముందు కమిషన్ బృందం సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి , కెఆర్. నాగరాజు, ఎమ్మెల్సీలు సారయ్య, నర్సిరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తమ బృందాన్ని కలిశారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ విచారణకు ఉమ్మడి వరంగల్ జిల్లా చెందిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, లిఖితపూర్వకంగా వినతులను అందించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల నుండి బీసీ కమిషన్ విజ్ఞప్తులను స్వీకరించిందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ 142, జనగామ 27, మహబూబాబాద్ 26, భూపాలపల్లి 28, ములుగు జిల్లా నుండి 07 విజ్ఞప్తులు అందాయని అన్నారు. బీసీ సంఘాల ప్రతినిధులు జనాభా దామాషా ప్రాకారం రాజకీయాలల్లో కూడా తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కోరారని తెలిపారు. బీసీ కులాల పునర్వ్యవస్థీకరణ చేయాలని, బీసీ లపై దాడులు అరికట్టెందుకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలని అభిప్రాయాలు, విజ్ఞప్తుల ద్వారా తెలియజేశార న్నారు. దూదేకులు, ఇతర మైనారిటీ వర్గాల వారు కూడా తమకు ఇతర కులస్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారని తెలిపారు. కుల నిర్మూలన సంఘం వారు రిజర్వేషన్ జాబితాలో ఐదు శాతము నో క్యాస్ట్ వారికి రిజర్వేషన్ను కేటాయించాలని వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. బహిరంగ విచారణ సందర్భంగా పలువురు మహిళలు బాలికల హాస్టల్ లో సౌకర్యాలు లేవని, సమస్యలు నెలకొని ఉన్నాయని తమకు ఫిర్యాదు చేశారని చెప్పారు. వారి ఫిర్యాదు మేరకు సమావేశ అనంతరం నెలకొన్న సమస్యల పరిశీలన నిమిత్తం బాలసముద్రం లోని హాస్టల్ కి వెళ్లి పరిశీలిస్తామన్నారు. బహిరంగ విచారణకు వివిధ కుల సంఘాల ప్రతినిధులకు, ప్రజలకు, అధికారులు ఎంతో సహకరించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ సర్వేలో పాల్గొనాలని కోరారు. సర్వే ఆధారంగానే భవిష్యత్ ఆధారపడి ఉండనుందని ఉన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కు బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. సర్వే సందర్భంగా ఇచ్చే సమాచారం ఆధారంగానే ప్రభుత్వం ఫలాలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కి సంబంధించి 200టోకెన్లు అందజేశామన్నారు. బీసీ కమిషన్ కు వివిధ కుల సంఘాలు, ప్రజలు తమ అభిప్రాయాలు, విజ్ఞప్తులను అందించేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను నివేదించారని ప్రశాంతంగా విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బీసీ కమిషన్ బృందానికి వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు.

## వరికి సన్నాలకు

## 500 బోనస్ ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి



**అక్షరవిజేత తిరుమలాయపాలెం**

వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్దేశించిన వరి కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని లాభపడాలని దాన్యం కొనుగోలు కేంద్ర ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి అన్నారు. మండల పరిధిలోని పాతర్లపాడు, దమ్మాయిగూడెం గ్రామాల్లోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేస్తామని ఐకెపి కేంద్రం ద్వారా వడ్లు కొనుగోలు చేయబడతాయని వివరించారు. ఈ కేంద్రాలకు వడ్లు అమ్మడం ద్వారా ఒక క్వింటాకు గాను సన్న రకానికి 2320 రూపాయలు చెల్లిస్తామని, లావు రకానికి 2300 చెల్లించబడతాయని సన్న రకానికి మరో 500 రూపాయలు బోనస్ చెల్లించబడుతుందని తెలిపారు. ప్రతి వరి రైతు ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాల్లో వడ్లు విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ సరిత , మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఏపిఎం అలివేలు మంగా, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ , గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్య నాగేశ్వరావు , సీసీ బండ్ల నాగేశ్వరరావు, వివోఏ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం, హత్య

## పాశవికం బాధిత కుటుంబానికి వైఎస్ఆర్సిపి అండ



### -తక్షణం ప్రభుత్వం కుటుంబానికి న్యాయం చేయాలి

### వైయస్ఆర్సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

**అక్షర విజేత, గోపాలపురం**

ఒక మహిళను అత్యాచారం చేసి గ్యాంగ్ రేప్ చేయడం అత్యంత పాశవికమైన ఘటనని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, మేడపాటి షర్మిల రెడ్డి, ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, స్థానిక నాయకులు అంతా కలిసి కడియం మండలం బుర్రిలంక గ్రామంలో శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఒక కూలి పని చేసుకునే మహిళపై అత్యాచారం చేసి ఆపై హత్య చేయడం ఈ ప్రాంతంలో ఎప్పుడూ జరగని దారుణమైన ఘటనని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం గంజాయి, మద్యాన్ని ఏరులై పారించడం వల్లే యువత ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారని, ఇది ప్రభుత్వం చేసిన హత్య అని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోకపోతే వైఎస్ఆర్సిపి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, ఆర్థిక సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

## కార్తీక మాస అన్నదానానికి

## 78 క్వింటాళ్ల బియ్యం అంద జేత...



**అక్షరవిజేత,భీమవరం:**

ఓం నమః శివాయ .. హర హర మహాదేవ శంభో శంకర.. కార్తీక మాసం శివునికి, అన్నపూర్ణ అమ్మవారికి ఇష్టమైన మాస మని, ఈ మాసంలో 78 క్వింటాళ్ల బియ్యాన్ని అందిం చడం అదృష్టంగా భావిస్తున్నా మని ఎమ్మెల్యే మాజీ గ్రంధి శ్రీనివాస్ కుమారుడు గ్రంధి రవితేజ అన్నారు. పంచారామ క్షేత్రమైన భీమవరం సోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానం లోని అన్నపూర్ణమ్మ అమ్మవారికి శనివారం 78 క్వింటాళ్ల సోనా మైసూర్ బియ్యాన్ని దేవస్థానంకు అందించారు. అన్నపూర్ణమ్మ దేవికి ప్రతి ఏటా బియ్యం రూపంలో మొక్కు బడి చెల్లించు కోవడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఆ మహాదేవుడు ఆశీస్సులు వల్ల కార్తీకమాసం నెలరోజులు కూడా భక్తులకు నిత్య అన్నదానం చేయాలని, ఇందుకు సంబంధించి 78 క్వింటాళ్ల బియ్యాన్ని ముందుగా ఇస్తున్నామని, అవసరమైతే ఇంకా కూడా బియ్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొ న్నారు. కార్తీకమాసంలో శివయ్య అనుగ్రహం ఒక వరమని, ప్రసాదం మహా నైవేద్యమని అన్నారు. ముందుగా అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి రామకృష్ణంరాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను వెనుక నుంచి ఢీకొన్న ఆర్టీసీ బస్సు. బస్సులో ఉన్న 30 మందికి గాయాలు అందులో ముగ్గురి పరిస్థితి విషమం




అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

కోదాడ పట్టణంలోని కట్ట కొమ్ము గూడెం రోడ్ హైవే క్రాస్ రోడ్ వద్ద వద్ద తెల్లవారు జామున ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను ఆర్టిసి బస్సు వెనుకనుంచి ఢీకొనడంతో సుమారు 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. వివరాలు హైదరాబాదు నుంచి రాజమండ్రి గోకవరం కు ప్రయాణికులతో వెళుతున్న మహి ట్రావెల్స్ బస్సు కోదాడ సమీపంలోకి రాగానే ప్రయాణికుల కోసం రోడ్డు పక్కకు ఆపి తిరిగి వెళ్లే క్రమంలో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోనే ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి గాయాలైన వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ప్రమాదానికి కారణం ఆగి ఉన్న బస్సు ఒక్కసారిగా రోడ్డుమీదికి రావడం తోనే ప్రమాదం జరిగిందని బస్సులో ఉన్న ప్రయాణికులు తెలిపారు.

## క్విట్ ఇండియా అమరవీరుల స్మృతి వనానికి రూ లక్ష విరాళం...

అక్షరవిజేత,భీమవరం :

భీమవరం క్విట్ ఇండియా అమరవీరుల స్మృతి వన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారని కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ ను ఈ నిర్మాణానికి సహకారం కోరగా వారు స్పందించి రూ లక్ష విరాళం అందించడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యూటన్ మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక స్థూపం మని, దీని నిర్మాణానికి మా సహకారం అందిస్తామని అన్నారు.

## బీఎస్ఎన్ఎల్ మెంబర్‌గాగాజుల శాంతుకుమార్ నియామకం శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్



అక్షరా విజేత,తాండూరు

తాండూరు కు చెందిన బీజేపీ పార్టీ సీనీయర్ నాయకులు బీఎస్ఎస్ఎల్ మెంబర్ గా గాజుల ,శాంతుకుమార్ నియామకం అయ్యారు. శనివారం తాండూరు బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. గాజుల శాంతుకుమార్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజుల శాంతుకుమార్ విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ నాయకుడుగా, ఆర్ఎస్ఎస్ సంఘ కార్యకర్తగా పనిచేస్తూ బీజేపీ నాయకుడుగా ఎదిగారాని అన్నారు.పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేశారని, రాష్ట్ర పార్టీ గుర్తించి ఆయనకు బీఎస్ఎన్ఎల్ మెంబర్ గా నియమించాలని కేంద్రానికి ప్రతిపాదించడం జరిగిందన్నాఉ. ఇందుకు కేంద్ర ప్రభుత్వం గాజుల శాంతుకుమార్ కు మెంబర్ అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, మహిళ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తాము ఫోటోగ్రాఫర్ జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్

అక్షర విజేత షాబాద్ :



ఫోటోగ్రాఫర్ నూతన కార్యవర్గాన్ని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్ కార్యదర్శి శేఖర్

పేర్కొన్నారు శనివారం షాబాద్ గౌడ సంఘం భవనంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ సంక్షేమాని తరఫున ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తామని తెలిపారు అతి త్వరలో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి ఫోటోగ్రాఫర్లను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సభ్యుల వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఫోటోగ్రాఫర్లు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు . షాబాద్ మండల అధ్యక్షుడు మల్లేష్ రాము శ్రీధర్ రెడ్డి రాజు గౌడ్ భాను పెద్ద ఎత్తున సంఘం సభ్యులు పాల్గొన్నారు

## గత ప్రభుత్వంలో భారీ గుంతల తో అధ్వానంగా మారిన పల్లె పట్టణాల రహదారులు

-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితోనే తాండూరు నియోజకవర్గం రోడ్ల మహర్దశ

-ప్రజలకు సులభతరం మరియు ప్రమాద రహిత రోడ్లు అందించడమే లక్ష్యంగా

-వచ్చే రెండేళ్లలో తాండూరు రూపు రేఖలు మార్చడం కాయం

-కారు కూతలతో రోడ్ల శంకుస్థాపనకే పరిమితమైన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

-ప్రజలకు సులభతరం మరియు ప్రమాద రహిత రోడ్లు అందించడమే లక్ష్యంగా

-తాండూరు గౌతాపూర్ రోడ్డు పనులు ప్రారంభం

-తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో రోడ్ల అభివృద్ధి జరుగుతోందని మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణం లో సెంట్ మార్ఫ్స్ హై స్కూల్ సమీపం నుంచి గౌతాపూర్ వరకు 700మీటర్ల మేర చేపడుతున్న రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పట్టాల బాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహాకారంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజలకు సులభతరం మరియు ప్రమాద రహిత రోడ్ల అందించడమే లక్ష్యంగా తాండూరు అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కరణ్ కోట్ బషీరాబాద్ మార్గంలో 12 కిలో మీటర్ల రోడ్డుకు రూ.30కోట్లు, రూ. 35 కోట్లతో తాండూరు చించొల్లి మార్గంలో ఫోర్ వే లైన్, మైనర్ బ్రిడ్జి పనులు. తాండూరు వికారాబాద్ రోడ్డు పనులకు రూ.101 కోట్లు, సీపీఆర్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంత రోడ్లకు నిధులు సాధించారని వెల్లడించారు.వారంలో 4రోజులు తాండూరులో, 3 రోజులు హైదరాబాద్లో ఉంటూ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చె స్తున్నారని అన్నారు. వచ్చే రెండేళ్లలో తాండూరు రూపు రేఖలు మార్చడం ఖాయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాడావుడి ప్రొసిడింగ్స్ తీసుకవచ్చి శంకుస్థాపనలు చేస్తే.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అలాంటి హడావుడికి పోకుండా రోడ్లను ప్రారంభోత్సవానికి కృషి చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందన్నారు. ఇక్కడున్న లైబ్రరీ మాజీ చైర్మన్ రాజు 'గౌడ్ కారు కూతలు కూస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఇంటిగ్రేటేడ్ మార్కెట్ ను ఎటుకాకుండా చేసి అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారని అన్నారు.90శాతం బైపాస్ రోడ్డు పూర్తయ్యిందని చెప్పడంలో అర్థం లేదన్నారు. చెంగోలో, యాలాల మండలం బషీర్ మీయా తండా, రసూల్ పూర్ పరిధిలోని బాధితులకు ఇంకార పరిహారం అందించలేదన్నారు. దీంతో 90శాతం ఎక్కడ పూర్తయ్యిందని చెప్పాలన్నారు. ఆయన సోదరుని సతీమణి కౌన్సిలర్ గా వార్డులో గతంలో మంజూరు చేసిన రూ. 1 కోటి నిధులు పనులు పూర్తి అయినట్లు చూపిస్తే అభివృద్ధి జరిగిందని ఒప్పుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, మార్కెట్ కమిటి డైరెక్టర్లు జర్నప్ప, ఉదయ భాస్కర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, నేతలు రాంచంద్రారెడ్డి, మల్ రెడ్డి, జగదీష్, ప్రవీణ్, కొంపల్లి శ్రీనివాస్, హరికృష్ణ, అస్మత్, బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పలువురి కుటుంబాలను పరామర్శించిన

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల మండలంలోని ఐలాపూర్ చిన్నమె ట్టుపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు ఐలాపూర్ గ్రామానికి చెందిన జౌడీ లింగారెడ్డి అత్త పన్నాల లింగారెడ్డి తోట్ల మహేష్ కోటగిరి చంద్రమౌళి గోపిడి నారాయణల మాతృమూర్తులు ఇటీవల మరణించగా శనివారం జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని వారి వారి కుటుంబాలను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నక్క సుధీర్ ముక్కెర రాజేష్ ఎల్లేటి పుల్లారెడ్డి గడ్డం హనుమక్క కరిపెల్లి అజయ్ చింతకుంట సంజీవరెడ్డి కురుమ తిరుపతి ఏలేటి జలపతి రెడ్డి తోట్ల మహేష్ దయతి ప్రకాష్ రాఘవరెడ్డి అదీబ్ తదితరులు ఉన్నారు

## ఆన్ లైన్ మోసాలకు అడ్డు పడేనా పట్ట.హరనాథ్



ఆన్ లైన్ మోసాల విషయంలో ఆసియా దేశాలు సైబర్ నేరాలకు నిలయంగా మారుతున్నాయి. కనిపీయకుండా ఆన్ లైన్ మోసాలకు తెగబడుతూ కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్ల కట్టడికి ప్రభుత్వాలకు పెను సవాళ్లుగా మారుతున్నాయి. వీరిలో ఎక్కువగా చదువుకున్నవారే ఉండటం ఆశ్చర్యం. కాంబోడియా, లావోస్ స్థావరాలుగా నేరగాళ్లు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకుని ఉద్యోగాల పేరుతో యువతీ, యువకులను ఆకట్టుకుని వారిచేత నేరాలు చేయిస్తున్నట్లు ఎన్నో నివేదికలు వెల్లడించాయి. సైబర్ నేరగాళ్లకు ఇంటర్ నెట్ ప్రధాన కోట, కార్యాలయం. విదేశాల్లో ఉంటూ నెట్ వర్క్ ఆపరేట్ చేసే ఈ మాయగాళ్లు అందరినీ బురిడీ కొట్టిస్తున్నారు. లింకులు పంపడం, బ్యాంకుల పేరుతో పిన్ నెంబర్లు అడగడం, కేవైసీలు, క్రిప్టో కరెన్సీల పేరుతో వీరి ఆగడాలు అంతాఇంతా కాదు. విషయానికి వస్తే అత్యాశకు పోయేవారు కూడా నేరగాళ్లకు సులభంగా చిక్కుకుంటున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని ఫాలో అవుతున్న సైబర్ నేరగాళ్ల మాయలపై సైబర్ పోలీసులు అంత వేగంగా స్పందించలేకపోతున్నారు. ప్రభుత్వాల దగ్గర సౌకర్యాలు, వ్యవస్థల మధ్య అనుసంధానం కొరత, వివిధ రాష్ట్రాల్లో పోలీసుల మధ్య అవగాహన లోపం పనితీరుపై ప్రభావం చూపుతున్నాయి. వీటికి తోడు తాము మోసపోయామని బాధితులు ఆలస్యంగా తెలుసుకోవడం, అలోపు డబ్బు చేతులు మారిపోవడం జరుగుతోంది. మోసం జరిగిన గంటలోపు బాధితులు ఫిర్యాదు చేస్తే డబ్బును పూర్తిగా రికవరీ చేసే ఛాన్స్ ఉంటుంది. దీన్ని గోల్డెన్ అవర్ గా వ్యవహస్తారు. బ్యాంకుల మధ్య సమన్వయం లేకపోవడం కూడా సైబర నేరగాళ్లకు మంచి ఛాన్స్ గా మారింది. బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే అకౌంట్ ట్రాన్స్ క్షన్ నిలిపేయాల్సి ఉంటుంది. కానీ బ్యాంకులు సకాలంలో స్పందించలేకపోతున్నాయి. దీన్ని కట్టడి చేయాలంటే బ్యాంకులు ఒక కేంద్రకృత వ్యవస్థను ఏర్పాటు చేసి సైబర్ పోలీసులతో నిత్యం సమన్వయం చేసుకోవాలి. సైబర్ నేరాలకు మూకుతాడు వేయడంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం. సైబర్ నేరగాళ్ల ఎత్తుగడలకు పై ఎత్తులు వేసి కట్టడి చేయడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూపర్ అనిపించుకుంటోంది. కొత్తగా సైబర్ పోలీసులు రూపొందించిన సైబర్ క్రైం ఎనాలసిస్ అండ్ ప్రొఫైలింగ్ సిస్టమ్ ( సైకాప్స్) నేర పరిశోధనలో కావాల్సిన టెక్నాలజీ సహాయాన్ని అందిస్తూ నేరాల కట్టడికి దోహదపడుతోంది. గత మూడేళ్లలో వేలాది కేసుల పరిష్కారానికి సైబర్ పోలీసులకు ఈ టెక్నాలజీ అండగా నిలిచింది. ప్రస్తుతం 26 రాష్ట్రాల పోలీసుల సైతం సైకాప్స్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నారు. సైబర్ నేరాలపై ఉక్కపాదం మోపాలంటే దేశంలో పోలీసుల మధ్యసహాయ సహకారాలు పెరగాలి. ఒక రాష్ట్రంలో డబ్బు కాజేసి మరో రాష్ట్రంలో ఉన్న నేరగాళ్ల పనిపట్టడం పోలీసుల సమిష్ట కృషితోనే సాధ్యమవుతుంది. సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతన్న నేపథ్యంలో ప్రతిజిల్లాకు ఒకటి చొప్పున సైబర పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సినవసరం ఉంది. దీన్ని ప్రభుత్వాలు పరిశీలించాలి. సైబర్ నేరాలపట్ల పబ్లిక్ కు అవగాహన పెంచేందుకు పోలీసులు అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాల్సినవసరం ఎంతైనా ఉంది.

## "కలెక్టర్ బాలాజీ కేసరపల్లి సందర్శన "

అక్షర విజేత గన్నవరం :



కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం కేసరపల్లి మండలం గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కేసరపల్లి ఉప్పులూరు ఆర్ అండ్ బి రోడ్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సతీష్ తో కలిసి పాల్గొన్నారు టీడీపీ రాష్ట్ర కార్యాదర్శి, జగ్గయ్యపేట పరిశీలికులు దొంతు చిన్నా పాల్గొన్నారు మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# “జాతీయస్థాయి ఫెన్సింగ్ లో సత్తా చాటాలి..” ఎమ్మార్వో శివయ్య

**అక్షర విజేత గన్నవరం :**

జాతీయస్థాయి ఫెన్సింగ్ లో సత్తా చాటి రాష్ట్రానికి వన్నె తేవాలని గన్నవరం మండల రెవెన్యూ అధికారి కట్టా వెంకట శివయ్య అన్నారు. గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన ధనాల నాగ ప్రత్యూష, కృష్ణ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో శాబర్ విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈనెల 6 నుండి జమ్ములో జరగబోయే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైంది. అలాగే ధనాల నాగ ప్రియూష నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైఖ్య అండర్ 17 ఫెన్సింగ్ పోటీల బాలికల వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి ఈనెల 17 నుండి జమ్ములో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. బాలికల అండర్ - 14 బాలికల ఫెన్సింగ్ ఇప్పీ వ్యక్తిగత విభాగంలో మరియు జట్టు విభాగంలో మానికొండ సాయి సత్య చిన్మయి కాంస్య పతకాలు సాధించింది. ఈనెల 12 నుండి జమ్ములో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైంది. అలాగే మానికొండ సాయి ప్రశాంత్ అండర్ 14 బాలుర విభాగం శాబర్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి జమ్ము జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనాడు. ఈ క్రీడాకారులు పతకాలు సాధించిన సందర్భంగా గన్నవరం ఎమ్మార్వో శివయ్య శనివారం నాడు తమ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో



కూడా చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్రానికి పేరు తేవాలని క్రీడాకారులను కోరారు . ఈ క్రీడాకారులకు ఉత్తమ శిక్షణను ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజును, తండ్రి చైతన్యను ప్రశంసించారు. కాగా ప్రత్యూష ప్రస్తుతం విజయవాడ ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తోంది. అలాగే ప్రియూష గన్నవరం సెయింట్ జాన్స్ హై స్కూల్లో పదో తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి సత్య చిన్మయి గన్నవరం జిల్లా జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి ప్రశాంత్ శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు.

# “కత్తి పట్టి కదం తొక్కితే కదలిరావాల్సిందే పతకాలు.... ఇది ప్రత్యూష, ప్రియూష సిస్టర్స్ ప్రతిభ “



నాగ ప్రత్యూష



ప్రత్యూష ను అభినందిస్తున్న శాప్ డైరెక్టర్ రమణ



కలెక్టర్ రాజబాబు చే ప్రశంసలను అందుకున్న ప్రత్యూష.

**అక్షర విజేత క్రీడలు :**

కృష్ణా జిల్లా, గన్నవరం నియోజక వర్గం, గన్నవరం మండలం, ఒక చిన్న గ్రామం బుద్ధవరం గ్రామ పంచాయతీ దావాజీగూడెం గ్రామంలో జన్మించిన ప్రత్యూష, ప్రియూష సిస్టర్స్ కత్తి సాములో ఆరితేరిపోయారు. వారు కత్తి పడితే ఏ పోటీలలో నైనా పతకాలతో తిరిగి రావాల్సిందే.29 10 2005 తేదీన ధనాల నాగ ప్రత్యూష జన్మించినది. ఇప్పటి వరకు ఆరు సార్లు ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున తన సత్తా చాటుతుంది. కృష్ణా కలెక్టర్ చే రెండు సార్లు మచిలీపట్నం లో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం రోజు సత్కారం అందుకుంది. అలాగేఅప్పటి గన్నవరం శాసనసభ్యులువల్లభనేని వంశీ మోహన్ , కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్పన్ ఉప్పాల హారిక, పోలీస్ అడిషనల్ సూపరింటెండెంట్ మురళీ కృష్ణ తో అభినందనలు పొందినది.మణిపూర్, హర్యానా, అస్సాం, జమ్మూ క్శార్, మహారాష్ట్ర, ప్రస్తుతం ఈ నెల 6 వ తేదీ నుండి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనేందుకు జమ్మూ క్శార్ సిద్ధమవుతుంది. యల్. కే జి నుండి పదవ తరగతి వరకు గన్నవరం వి. యస్. యస్.టి. జాన్స్ హై స్కూల్ నందు విద్య నభ్యసించిన ప్రత్యూష ఇంటర్ విద్య విజయవాడ లో డిగ్రీ యస్. ఆర్. ఆర్ అండ్

సి.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ చదువుతుంది.క్రమ శిక్షణ పట్టుదల కలిగిన ప్రత్యూష తండ్రి గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజు వద్ద శిక్షణ పొందుతూ క్రీడలలో రాణిస్తుంది. రాష్ట్ర స్థాయిలో జరిగిన 20 పోటీలలో పాల్గొని పసిడి, రజత, కాంశ్య పతకాలు అందుకుని జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శిస్తుంది. వైద్యురాలు గా గ్రామీణ ప్రాంతప్రజలకు సేవ చేయాలని భావిస్తున్నట్లు ప్రత్యూష తెలిపింది. అలాగేఎడమ చేతి వాటం తో ముందుకు వేగం గా కదిలే ప్రియూష ఆట తీరు ప్రేక్షకులను మంత్ర ముగ్దలను చేస్తుంది.16 - 10 -2009 న ప్రియూష దావాజిగూడెంలో జన్మించింది.ఇప్పటి వరకు ఆరు సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఈ క్రీడా కారిణి జిల్లా కలెక్టర్ చే జాతీయ క్రీడా దినోత్సవం రోజు ప్రశంలను అందుకుంది. అలాగే కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక గన్నవరం మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్, పోలీస్ అడిషనల్ సూపరింటెండెంట్ మురళీ కృష్ణ చే అభినందనలు అందుకుంది. మహారాష్ట్ర, కేరళ,జమ్మూ, గుజరాత్ , మహారాష్ట్ర,ఇప్పుడు జమ్మూ క్శార్ లో జరుగబోవు పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -17 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రియూష సిద్ధమవుతుంది.యల్. కే.జి నుండి ప్రస్తుతం 10 వ

తరగతి వరకు గన్నవరం సెయింట్ జాన్స్ హై స్కూల్

నందు విద్య నభ్యసిస్తుంది.సాధించాలనే తపన, లక్ష్య సాధన కలిగిన ప్రియూష సివిల్ సర్వీసెస్ ద్వారా ఐ.ఏ. యస్ చేసి ప్రజలకు సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేసింది.తన తండ్రి గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజు వద్ద శిక్షణ పొందుతున్న ఆమె తొమ్మిదేళ్ల వయస్సు లోనే కత్తి పట్టి కధన రంగంలో దిగి రాష్ట్రమంతట అన్ని

ప్రాంతాలలో జరిగిన పోటీలలో పాల్గొని పతకాలతో అందరి మన్ననలను పొందుతుంది.అంతే కాకుండా ప్రియూష గత ఏడాది పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -17 హ్యాండ్ బాల్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి రజత పతకం కైవసం చేసుకుంది. మరలా ఈ ఏడాది అండర్ -17 హ్యాండ్ బాల్ కృష్ణా జట్టుకు కూడా ఎంపికైనది. ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ సంఘం అధ్యక్షులు దొంతు నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు నాగం సతీష్ బాబు, కార్యదర్శి కృష్ణ మోహన్, లు మరియు గన్నవరం సెయింట్ జాన్స్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ల ప్రోత్సాహం ప్రత్యూష, ప్రియూషలకు ఎంతగానో ఉంది. ఇలాంటి ప్రతిభ గల క్రీడాకారిణులను ప్రభుత్వం, దాతలు ఆర్థికంగా సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







## సంక్షేమ వసతి గృహాల్లో స్థితిగతులను ప్రభుత్వానికి నివేదిస్తాం :



**-బీసీ కమిషన్ ఛైర్మన్ జీ. నిరంజన్**

**-బి సి కమిషన్ సభ్యులతో కలిసి బాలికల వసతి గృహ తనిఖీ...**

**-హాస్టల్లో వసతుల కల్పన పై కలెక్టర్ ను అభినందించిన ఛైర్మెన్....**

అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తామని బీసీ కమిషన్ ఛైర్మన్ జీ.నిరంజన్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిధి బాల సముద్రం లోగల బీసీ బాలికల వసతి గృహాన్ని కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు లు క్షేత్ర స్థాయి లో తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం కలెక్టరేట్ లో చేపట్టిన అభిప్రాయ సేకరణలో వసతి గృహాల్లో అందిస్తున్న వసతులపై అనేకమంది అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆకస్మికంగా హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని బీసీల ఆర్థిక సామాజిక స్థితు గతులను అధ్యయనం చేయడం కోసం ప్రభుత్వం ఈనెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని విద్యార్థినులు ఇట్టి సర్వేపై వారి తల్లిదండ్రులలో అవగాహన కల్పించి వారు ఎక్కడ విద్యను అభ్యసిస్తున్నారు వంటి అంశాల పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని ప్రభుత్వం హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లుగా ఎదగాలని ఛైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహంలోని వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన క్రమం లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు తెలియజేయగానే వెంటనే స్పందించి విద్యార్థినుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించారని వసతి గృహ సంక్షేమ అధికారి తెలియజేయగా ఛైర్మన్ సభ్యులు కలెక్టర్ ను ప్రత్యేకం గా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేక అధికారి సతీష్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ జిల్లా సంక్షేమ అధికారి రాంరెడ్డి వరంగల్ ఆర్డీవో శ్రీపాల్ రెడ్డి వసతి గృహ సంక్షేమ అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ దాడిలో పట్టుబడిన జైనూర్ తహశీల్దార్, కార్యదర్శి



అక్షర విజేత జైనూర్

జైనూర్ తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి, సీఐ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జైనూర్ తహశీల్దార్ తిరుపతి, జెండగూడా పంచాయతీ కార్యదర్శి శేఖర్ పట్టుబడ్డారు. జామ్ని గ్రామానికి చెందిన శుభోద్ అనే కాంట్రాక్ట్ దగ్గర రూ.12 వేలు లంచం తీసుకుంటూ అధికారులకు చిక్కారు.దీంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ వెల్లడించారు.

## ఎమ్మెల్యే సామేల ఘన స్వాగతం
## పలికిన విద్యార్థులు, పాఠశాల అధ్యాపక బృందం...



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సందర్శించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సంక్షేమ హాస్టల్ విద్యార్థులని దృష్టిలో పెట్టుకొని వాళ్లకి నాణ్యమైన విద్య ఆరోగ్యం పటిష్టంగా అందించాలని కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలు విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ ఛార్జీలు పెంచినందుకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే మందుల సామేలు తదితరులు పాల్గొన్నారు